www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శనివారం 09 నవంబర్ 2024
సంపుటి :06 సంచిక : 160 , పేజీలు : 12 వెల:రూ.5/-
5 YEARS ANNIVERSARY CELEBRATION వెలుతురు తెలుగు దినపత్రిక 2019-2024
TELANGANA, ANDHRA PRADESH



## సిఎం రేవంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 8:** రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తరువాత అనేక చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందంటూ శుక్ర వారం రేవంత్ రెడ్డి జన్మ దినం సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబులు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ 2 లో..

## విద్యార్థినులతో మధ్యాహ్న భోజనం చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం జిల్లా వెలుతురు నవంబర్ 08:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఆనంతనగర్ లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను శుక్రవారం సందర్శించి విద్యార్థినులతో మధ్యాహ్న భోజనం చేసిన రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



# ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే

- టీటీడీ తరహా ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం
- గోశాల నిర్వహణకు ప్రత్యేక విధానం
- గోసంరక్షణకు నూతన టెక్నాలజీ
- భక్తులకు కొండపై నిద్రించేందుకు వెసులుబాటు
- విమాన గోపురానికి బంగారు తాపడం పనులు వేగం చేయాలి
- పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేస్తాం





### యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి కార్య క్రమాల సమీక్ష సమావేశంలో సిఎం

**యాదగిరిగుట్ట,నవంబర్8 వెలుతురు:** ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారం లోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం 2 లో..



## మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి శ్రీకారం

### సంగెం మూసీనది ఒడ్డున శివలింగానికి ప్రత్యేక పూజలు

### సిఎం వెంట నడిచిన పలువురు మంత్రులు




మూసీ పునరుజ్జీవన పాదయాత్రను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సంగెంలోని మూసీనది ఒడ్డున ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను మొదలుపెట్టారు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం వరకు సుమారు 2.5 కి.మీ మేర పాదయాత్ర కొనసాగనుంది. మూసీ పునరుజ్జీవ యాత్రలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.



### విద్యాశాఖ నేతృత్వంలో మానసిక ఆరోగ్యంపై
# హైదరాబాద్ ఐఐటీ సదస్సు

### మానసిక ఆరోగ్యం, తట్టుకునే శక్తి, శ్రేయస్సుతోపాటు సమీకృత విధానమే లక్ష్యంగా కార్యక్రమం




सत्यमेव जयते
Ministry of Education
Government of India

**వెలుతురు 08 నవంబర్ 2024, హైదరాబాద్:** విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఉన్నత విద్యాశాఖ-హైదరాబాద్ ఐఐటీలో మానసిక ఆరోగ్యంపై జాతీయ సదస్సును నిర్వహిస్తున్నారు. నవంబరు 9 నుంచి రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. మానసిక ఆరోగ్యం, సమస్యలను తట్టుకునే శక్తి, శ్రేయస్సును ప్రోత్సహించే సమగ్ర విధానమే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. విద్యార్థులూ, అధ్యాపకుల మానసిక ఆరోగ్యానికి సముచిత ప్రాధాన్యం ఇచ్చేలా వ్యవస్థలను తీర్చిదిద్దడంలో ఉన్నత విద్యాసంస్థలకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. ఈ నిపుణుల సభను ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కె. సంజయ్ మూర్తి ప్రారంభిస్తారు. హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ రీనా సోనోవాల్ కౌళి ఈ సదస్సులో పాల్గొంటారు. విద్యార్థులు, అధ్యాపకుల మధ్య సుహృద్భావ సంబంధాల 2 లో..

## బీసీ లను ప్రలోభ పెట్టడానికే కుల గణన

### రాజ్య సభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్



**వెలుతురు, హైదరాబాద్. నవంబర్ 8:** బీసీలను కేవలం రాజకీయంగా ప్రలోభపె ట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణనను తెరమీదకు తెచ్చిందని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. నెహ్రూ నుంచి మొదలు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీల విషయంలో అనే తప్పదాలు చేశారని మండిపడ్డారు. నెహ్రూ విధానాలతో ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, రాజకీయంగా వెనుకబడిన వర్గాల పట్ల తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు సంబంధించి ఆర్టికల్ 340 అనుగుణంగా 29 జనవరి 1953లో కాకా కాలేల్కర్ నేతృత్వంలో తొలి బీసీ కమిషన్ ఏర్పడిందన్నారు. అయితే కాకా కాలేల్కర్ కమిషన్ ప్రతిపాదనలను నెహ్రూ ప్రభుత్వం వ్యతిరేకించి, వెనుబాటుతనం అనే పదాన్నే తిరస్కరించిందని ధ్వజమెత్తారు. దేశంలో దశాబ్ధాలుగా పాలించిన కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ కుటుంబంతోనే వెనుకబడిన తరగతుల వారికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన చెందారు. వెనుబడిన తరగతులు, బీసీలకు తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డాక్టర్ కె.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర 2 లో..

## రేవంత్ సీఎం అయితే. కేసీఆర్ కొడుకు యాక్టింగ్ సీఎం

- పగలు ఫైట్ చేసుకున్నట్లు నటిస్తరు. రాత్రి ఒక్కటైపోతరు
- డ్రోన్ ఎగిరిస్తేనే బిడ్డ పెళ్లిరోజే రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసినప్పుడు...
- అన్ని స్కాముల్లో కేటీఆర్ ప్రదాని నిందితుడిని తేలుతుంటే ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- కేటీఆర్ తో పోలిస్తే హరీష్ క్రెడిబిలిటీ ఉన్నోడు
- కేటీఆర్ కళ్లు నెత్తికెక్కినయ్. కిందకు దించుతా..
- కేసీఆర్ కొడుకు నోటీసులకు లిప్తై ఇస్తే అన్నీ మూసుకుని కూర్చున్నడు
- అయినా నేనే మళ్లీ ఆయనకు నోటీసులిస్తా...
- సంగెం వద్ద కాదు... మూసీ బాధిత ప్రాంతాల్లో సీఎం పాదయాత్ర చేయాలి
- బీఆర్ఎస్ పనైపోయింది. పోటీ చేయడానికి అభ్యర్థులే దొరకడం లేదు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్....



2 లో..

## సీఎం స్థాయిని దిగజార్చుతున్న రేవంత్‌రెడ్డి

### తనను అరెస్టు చేయాలని శతవిధాలుగా ప్రయత్నాలు

### మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం శైలి

### మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 8 వెలుతురు:** సీఎం రేవంత్‌రెడ్డి తనను అరెస్ట్ చేయించేందుకు ఉవ్విళ్లూరుతున్నాడని విమర్శించారు. మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం వ్యవహార శైలి ఉందని అన్నారు. ఈ విషయమై ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డికి 2 లో..

## కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

### మహా ప్రచారంలో ప్రధాని మోడీ



**నాసిక్, నవంబర్8 వెలుతురు:** కాంగ్రెస్ పార్టీని యావత్ దేశం పూర్తిగా తిరస్కరించిందని ప్రధాని మోడీ మరోమారు ఘాటుగా విమర్శించారు. అందుకు ఆ పార్టీ చర్యలే కారణమని మోడీ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీ ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ.. పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమర్శించారు. శుక్రవారం నాసిక్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్.. ఇలా ఏ రాష్ట్రంలో చూసినా కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై 2 లో..

## సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు

**హైదరాబాద్, నవంబర్ 8 వెలుతురు:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రధాని మోదీ పోస్టుకు సీఎం రేవంత్ స్పందించారు. మీ విషెస్‌కు



2 లో..

## ఢిల్లీలో మరింత అధ్వానంగా గాలిలో నాణ్యత

### పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400లు నమోదు

**న్యూఢిల్లీ, నవంబర్ 8 వెలుతురు:** దేశ రాజధాని ఢిల్లీలో వరుసగా ఎనిమిదవ రోజూ 2 లో..

## ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ

### విచారణ 11కు వాయిదా వేసిన కోర్టు

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## సిఎం రేవంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు

రెడ్డి సీఎం అయ్యాక తెలంగాణలో రైతు రుణమాఫీ ,మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ ,అన్ని గురుకుల పాఠశాలలో 40 మెస్ చార్జీలు పెంచి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా 1100 కోట్ల తో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, టీచర్ నియామకాలు , వీసీ ల నియామకాలు చేపట్టి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని వారు పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో విద్యా ,వైద్య, ఉపాధి అవకాశాలు పై శ్రద్ధ చూపుతున్న ముఖ్యమంత్రి రానున్న రోజుల్లో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు.

## విద్యాశాఖ నేతృత్వంలో మానసిక ఆరోగ్యంపై హైదరాబాద్ ఐఐటీ సదస్సు

ప్రాధాన్యాన్ని విద్యా సంస్థలకు తెలియజేసే అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పిస్తుంది. ఇందుకోసం హైదరాబాద్ ఐఐటీని 'ఆతిథ్య సంస్థ'గా గుర్తించారు. ఇది సదస్సుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు నిర్వహణపరమైన మద్దతు, రవాణా సహకారాన్నీ అందిస్తుంది. మానసిక ఆరోగ్యం, శ్రేయస్సు ఆవశ్యకత, ప్రస్తుత ధోరణులపై మానసిక ఆరోగ్య నిపుణులు, విద్యార్థులు, అధ్యాపకులు చర్చిస్తారు. సమగ్ర సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలతోపాటు, మానసిక ఆరోగ్య పర్యవేక్షణ కోసం కృత్రిమ మేధను వినియోగించడం, విభిన్న కార్యక్రమాల ద్వారా విద్యాసంస్థల ప్రాంగణంలో సహృద్భావ వాతావరణాన్ని పెంపొందించడం, ముఖాముఖి కార్యక్రమాలతో కుటుంబాలనీ, కొత్త విద్యార్థులనీ భాగస్వాములను చేయడంపై సదస్సులు నిర్వహించి పలు అంశాలపై చర్చిస్తారు.

## ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ

హైదరాబాద్, నవంబర్8 : తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అనంతరం కేసు విచారణను 11వ తేదీకి వాయిదా వేవారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. భారాస తరఫున సీనియర్ న్యాయవాది మోహన్‌రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు పలు కోర్టుల తీర్పులను మోహన్‌రావు చదివి వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేసింది.

## సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు

ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కాగా, ముఖ్యమంత్రిగా తొలి పుట్టినరోజును జరుపుకుంటున్న రేవంత్ రెడ్డి మరికాసేపట్లో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకోనున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం మూసీ పరీవాహక ప్రాంతాల్లో పర్యటించి రైతులతో మాట్లాడుతారు. మూసీ పునరుజ్జీవ యాత్రను ప్రారంభిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు బహిరంగ సభలో పాల్గొంటారు.

## సీఎం స్థాయిని దిగజారుతున్న రేవంత్‌రెడ్డి

కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'దమ్ముందా..?' అంటూ పలు ప్రశ్నలు వేశారు. 'మేఘా కృష్ణారెడ్డిని సుంకిశాల ఘటనలో బ్లాక్ లిస్ట్ చేసే దమ్ముందా..?' అని ప్రశ్నించారు. 'మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసే దమ్ముందా..?' అని ఎక్స్ వేదికగా క్వశ్చన్ చేశారు. 'దమ్ముందా ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ను ఆయన ఈస్టిండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసివేయడానికి..? దమ్ముందా లేదా..?' అంటూ ప్రశ్నలు సంధించారు. 'సీఎం అయ్యి ఉండి మేఘాకు గులాంగిరీ చేస్తున్నావా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ లోపాల గురించి ప్రశ్నించే శక్తి రావడానికి మీకింకా ఎంత సమయం పడుతుంది..?' అని కేటీఆర్ ఆంగ్లంలో ప్రశ్న వేశారు. 'తెలంగాణకు తొలి ప్రాధాన్యం అనే ఆలోచన రావడానికి మీకు ఇంకా ఎన్ని రోజులు కావాలి..?' అని నిలదీశారు. ఈ పోస్టుతోపాటు 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవీ' అనే శీర్షికతో ప్రచురితమైన పత్రికా క్లిప్పింగ్‌ను కేటీఆర్ జత చేశారు.

## కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

ఆధారపడే పోటీచేసే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు ఉన్న చోట కుంభకోణాలేనంటూ విరుచుకుపడ్డారు. ఈ పార్టీలేవీ రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనోభావాలను సైతం పట్టించుకోవన్నారు. కేవలం షో చేయడానికే కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం పుస్తకాన్ని జేబుల్లో పెట్టుకొని తిరుగుతుంటారని ఎద్దేవా చేశారు. తన నాయకత్వంలో ఏర్పాటైన ఎన్డీయే ప్రభుత్వ హయాంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి కల్పించామన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామన్న మోదీ.. తద్వారా 'ఒకే దేశం-ఒకే రాజ్యాంగం' స్ఫూర్తి వాస్తవిక రూపం దాల్చిందని తెలిపారు.

## ఢిల్లీలో మరింత అధ్వానంగా గాలిలో నాణ్యత

గాలి నాణ్యత అధ్వానంగా మారింది. పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400గా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి సూచీ 383గా నమోదైంది. బవానా ప్రాంతంలో గాలి సూచీ 440గా, ముండ్కాలో 428, న్యూ మోతీ బాగ్‌లో 427, రోహిణి ప్రాంతంలో 439, పంజాబీ బాగ్‌లో 406, ఆర్‌కే పురంలో 406గా నమోదైంది. వీటితోపాటు ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవల్స్ 400 కంటే ఎక్కువగానే నమోదైంది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరోవైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యమునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో గురువారం ఉదయం 9 గంటలకు గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 367కు చేరింది. కొన్ని ప్రాంతాల్లో ఇది 400కు చేరింది. ఇటీవలే కాలుష్యం కారణంగా శ్వాసకోశ వ్యాధులతో దవాఖానలకు వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నదని వైద్యులు తెలిపారు. దేశ రాజధాని నగరం ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రంగా పతనమవుతుండటంతో కేంద్రం కఠిన చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పంట వ్యర్థాలు తగులబెట్టినవారికి విధించే జరిమానాను రెట్టింపు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం, రెండు ఎకరాల కన్నా తక్కువ భూమి గల రైతులపై పర్యావరణ నష్టపరిహారం రూ.5 వేలు విధించవచ్చు. రెండెకరాల నుంచి ఐదు ఎకరాల లోపు భూమి కలవారికి రూ.10 వేలు, ఐదు ఎకరాల కన్నా ఎక్కువ భూమి కలవారికి రూ.30 వేల వరకు విధించవచ్చు. ఢిల్లీతోపాటు దేశంలోని ఇతర నగరాల్లోనూ గాలి నాణ్యత సూచీ మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ముంబై లో ఏక్యూఐ లెవల్స్ 123గా, పూణెలో 114గా రికార్డయ్యాయి.

# ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే

(మొదటి పేజీ తరువాయి..)
పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

**- మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి శ్రీకారం**

మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు సీఎం వెంట ఉన్నారు. వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ పాదయాత్ర చేపట్టారు. సంగెం నుంచి భీమలింగం వరకు 2.5 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు. స్థానిక రైతుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. భీమలింగం నుంచి తిరిగి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి ఈ పాదయాత్ర సాగనుంది. వలిగొండ మండలం సంగెం భీమలింగం కత్వాలో భీమలింగానికి అభిషేకం చేసి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. బోట్‌లోకి దిగి మూసీ కాలుష్య జలాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు సీఎం వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు. యాదాద్రి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన మొదలైంది. ఇందులో భాగంగా కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనార సింహుడిని దర్శించుకుని సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర సాగనుంది. మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇటీవల మూసీకి సంబంధించి బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడే బీఆర్ఎస్ నేతలు మూసీ పునరుజ్జీవనం కోసం ప్రయత్నాలు చేయడం, మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేకంగా ప్రాజెక్టు కోసం డిజైన్ కూడా చేశారు. మూసీ సుందరీకరణపై సూచనలు ఇవ్వాలని.. అంతేకానీ ఈ ప్రాజెక్టును అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. మూసీ మురికిలో ఉండేందుకు ప్రజలు ఎవరూ సుముఖంగా లేరని అన్నారు. అక్కడున్న వారికి న్యాయం చేసేందుకు సూచనలు ఇవ్వాలని.. అంతే కానీ ఆందోళనలు చేయడం తగదన్నారు. ప్రజలంతా మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాడపల్లి నుంచి తాను చేస్తున్న పాదయాత్రకు కలిసి రావాలని.. నల్గొండ జిల్లా ప్రజలు మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారా లేదా అని వారినే అడిగి తెలుసుకుందామని సవాల్ విసిరారు. అనట్లుగానే ఈనెల 8 నుంచి మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రను చేసేందుకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. అయితే మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. వలిగొండ మండలంలో పలువురు ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీశ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ పలువురు ప్రముఖులు అభినందనల జల్లు కురిపిస్తున్నారు.

# బీసీ లను ప్రలోభ పెట్టడానికే కుల గణన

కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

### ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ గారు మాట్లాడిన ముఖ్యాంశాలు:

సామాజికంగా, విద్యా పరంగా వెనుకబడిన వర్గాల వారి సంక్షేమం, అభ్యున్నతి కోసం అనేక సిఫారసులు చేశారు.
కాకా కాలేల్కర్ కమిషన్ ప్రతిపాదనలను నెహ్రూ గారు వ్యతిరేకత కనబర్చారు. వెనుబాటుతనం అనే పదాన్ని కూడా ఒప్పుకోలేదు.
కుల ఆధారిత రిజర్వేషన్ల కంటే విద్య ద్వారానే సాధికారత సాధించవచ్చని నెహ్రూ ప్రకటించారు.
1955లో నెహ్రూ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల కోటాను సిఫారసు చేసిన కాకా కాలేల్కర్ నివేదికను తిరస్కరించింది.
1961 జూన్ 27న దేశంలోని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాశారు. కులం పేరుతో రిజర్వేషన్లు ఉండటానికి వీల్లేదంటూ ఎస్సీ, ఎస్టీలు, బీసీలను అవమానపర్చారు.
కాకా కలేల్కర్ కమిషన్ పై పార్లమెంటులో చర్చకు తీసుకురాకుండానే బుట్టదాఖలు చేశారు.
ఇందిరా గాంధీ ప్రభుత్వంలోనూ బీసీ కమిషన్ ను ఏర్పాటు చేయలేదు.
వీపీ సింగ్ గారి నేతృత్వంలో OBCలకు రిజర్వేషన్‌పై మండల్ కమిషన్ సిఫార్సులు చేసింది.
రాజీవ్ గాంధీ గారు పార్లమెంటులో మండల్ కమిషన్ సిఫార్సులను విభేదించి, వ్యతిరేకించారు.
కుల ఆధారిత రిజర్వేషన్లతో దేశం బాగుపడదంటూ, ఆర్థిక పరంగా పేదలకు మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని పార్లమెంటులో ప్రసంగించారు.
ఎస్సీ, ఎస్టీ, బీసీలకు నెహ్రూ మొదలు ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ వరకు ద్రోహం చేశారు.
బీసీల పట్ల రేవంత్ ప్రభుత్వం కపట ప్రేమ ఒలకబోస్తున్నది.
డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు నాడు కాంగ్రెస్ తో అనేక సందర్భాల్లో విభేదించారు.
పార్లమెంటుకు అంబేద్కర్ గారు రెండుసార్లు పోటీచేస్తే కాంగ్రెస్ ఆయన్ను ఓడించింది.
మొదటిసారిగా దేశంలో అత్యంత వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి నరేంద్ర మోదీ గారు ప్రధాని అయితే.. వారికి కులాన్ని ఆపాదిస్తూ కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తే కోర్టు శిక్ష విధించిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుతెచ్చుకోవాలి.
రాహుల్ గాంధీ అమెరికా వెళ్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక భారత్ లో రిజర్వేషన్లను ఎత్తివేస్తామంటూ ప్రకటించారు.
75 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో బీసీలకు మేలు చేసేలా ఏ ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేదు.
కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ వందల కోట్లు ఖర్చు చేసి సర్వే చేసింది. కాని ప్రచురించలేదు. అనేక విభేదాలతో కులాల పేరుతో కుల గణన జరగకూడదని వ్యతిరేకిస్తూ నిలిపివేసిన చరిత్ర కాంగ్రెస్ ది.
బ్రిటీష్ కాలం నుంచి ఇప్పటివరకు కుల గణన చేయకపోవడానికి కారణం కాంగ్రెస్సే.
1977లో కర్పూరీ ఠాకూర్ రెండవసారి ముఖ్యమంత్రి అయ్యాక బిహార్లో బీసీలకు రిజర్వేషన్స్ అమలు చేసి సామాజిక న్యాయం చేశారు. అలాంటి వ్యక్తిని విస్మరించిన చరిత్ర కాంగ్రెస్ ది.
జన్ నాయక్ కర్పూరీ ఠాకూర్ గారి మరణానంతరం నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో గౌరవించింది.
కాంగ్రెస్.. దళిత నేత సీతారాం కేస్రీ పార్టీ అధ్యక్షుడిగా పదవీకాలం పూర్తి చేయడానికి అనుమతించలేదు.
రూ. 5 వేల కోట్ల సొమ్ముతో ప్రైవేటు ఏజెన్సీల ద్వారా చిదంబరం గారు సాంపిల్ సర్వే నిర్వహించి, ప్రజాధానాన్ని దుర్వినియోగం చేశారు. ఆ వివరాలను ఇంతవరకు ప్రజలకు వెల్లడించలేదు.
సర్వేల పేరుతో, కులగణన పేరుతో వందల కోట్లు ఖర్చుచేసి, చివరికి పబ్లిష్ చేయకపోవడమే కాంగ్రెస్ మోడల్ లా అనేది రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి తెలపాలి.
బిజెపి-జేడీయూ ప్రభుత్వంలోనే బిహార్ లో కులగణన చేపట్టింది. 2022 సంవత్సరంలో సర్వే రిపోర్టును, ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల వివరాలను బహిర్గతం చేశారు.
బిహార్‌లో వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్ కోటాను పెంచేలా నిర్ణయం తీసుకున్నారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు పెంచే అవకాశమున్నా పెంచకుండా అన్యాయం చేసింది.
స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఏడాది పాలన పూర్తవుతున్నా ఇంతవరకు అమలు చేయలేదు.
కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గంలో, కార్పొరేషన్ల నియామకాల్లో బీసీలకు అన్యాయం చేశారు.
నరేంద్ర మోదీ ప్రభుత్వం 27 మంది బీసీలకు కేంద్రమంత్రి వర్గంలో చోటు కల్పించి ప్రాధాన్యత ఇచ్చారు.
తొలిసారిగా కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్లు, పాఠశాలలు మరియు నీట్ పరీక్షల్లో ఓబీసీలకు మోదీజీ 27% రిజర్వేషన్లు కల్పించారు.
బీసీలను రాజకీయంగా మచ్చిక చేసుకునేందుకే కుల గణన పేరుతో కాంగ్రెస్ మొసలికన్నీరు కారుస్తున్నది.
రాహుల్ గాంధీ కుటుంబంతోనే వెనుకబడిన తరగతుల వారికి తీవ్ర అన్యాయం జరిగింది.
బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు నెహ్రూ విధానాలు, రాజీవ్ గాంధీ నిర్ణయాల వల్ల తీవ్ర అన్యాయం జరిగింది. అందుకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలి.

## రేవంత్ సీఎం అయితే. కేసీఆర్ కొడుకు యాక్టింగ్ సీఎం

(మొదటి పేజీ తరువాయి..)

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 08:
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సీఎం అయితే, కేసీఆర్ కొడుకు యాక్టింగ్ సీఎంగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. కేటీఆర్ తో రేవంత్ రెడ్డి రాజీ పడ్డారని, అందుకే ఈ ఫార్ములా రేస్, రేవ్ పార్టీ, డ్రగ్స్, కాళేశ్వరంసహా అన్ని స్కాంలలో కేటీఆర్ ప్రధాన నిందితుడని తేలిన తరువాత కూడా ఆయనను అరెస్ట్ చేయకుండా మీన మేషాలు లెక్కిస్తున్నారని అన్నారు. "ఒకనాడు జన్వాడ ఫాంహౌజ్ పై డ్రోన్ ఎగిరేశారనే కారణంతో నీ బిడ్డ పెళ్లిని కూడా చూడనీయకుండా నిన్ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టిర్రు. అట్లాంటిది ఇయాళ బయటపడుతున్న స్కాంలన్నింట్లోనే కేసీఆర్ కొడుకు ముద్దాయి అని తేలిన తరువాత కూడా ఎందుకు జైల్లో పెడతలేవ్. ఎందుకీ మీనమేషాలు"అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. శుక్రవారం రోజున బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్ కొద్దిసేపు మీడియా మిత్రులతో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. ఏమన్నారంటే...

**రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఒక్కటేనంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై...**

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు అలుపెరగకుండా పోరాటం చేసిన. ఆనాడు రేవంత్ రెడ్డి కూడా ఫైట్ చేసిండు. మేం ఫైటర్స్. అందుకే కేసీఆర్ కొడుకుకు నిద్రలో కూడా మేం గుర్తుకొస్తున్నం. అయితే రేవంత్ రెడ్డి కేసీఆర్ కొడుకుతో కలిసిపోయిండు. పగలు ఇద్దరూ ఫైట్ చేసుకుంటున్నట్లు నటిస్తరు. రాత్రి ఒక్కటైతున్నరు. కేసీఆర్ కొడుకు పెద్ద బ్లాక్ మెయిలర్. గత ప్రభుత్వంలో అవినీతిపరుడు. బయటపడుతున్న అన్ని స్కాంలలో ఆయనే సూత్రధారి. అయినా ఇప్పటి వరకు అరెస్ట్ చేయలేదంటే మీరే అర్థం చేసుకోండి. నాకు ఆశ్చర్యమేసేది ఏమిటంటే... ఆనాడో జన్వాధ ఫాంహౌజ్ పై డ్రోన్ ఎగిరేసినందుకే రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి జైల్లో పెట్టిండు. అది కూడా రేవంత్ రెడ్డి బిడ్డ పెళ్లిచేసుకునే రోజే. కన్నకూతురి పెండ్లి జరుగుతుంటే.. చూడనీయకుండా కర్కశంగా అరెస్ట్ చేసి జైలుకు పంపిండు. అట్లాంటోడు ఇయాళ అన్ని స్కాంలలో ప్రధాన నిందితుడని తెలిసి కూడా అరెస్ట్ చేయకుండా మీన మేషాలు లెక్క పెడుతున్నడంటే ఏమనుకోవాలి. చివరకు ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ చెబితేనే చేశామని నిందితుడు చెప్పినా అరెస్ట్ చేయలే. కాళేశ్వరంలో అక్రమాలు జరిగాయి...



**కేసీఆర్ కుటుంబమనే కారణమని తేలినా చర్యల్లేవ్...**

ఎందుకంటే నాకు తెలిసినంతవరకు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సీఎం అయితే.... కేటీఆర్ యాక్టింగ్ సీఎం. అందుకే జన్వాధ బామ్మర్థి ఫాంహౌజ్ కేసులో అడ్డంగా దొరికిన విజయ్ మద్దూరిని, సూత్రధారి అయిన రాజ్ పాకాలపై నామ్ కే వాస్తే కేసులు పెట్టి వదిలేశారు. ఈ రేవ్ పార్టీలో కేసీఆర్ కొడుకు ఉన్నడని మీడియా అంతా కోడై కూసినా పట్టించుకోలేదు.

**బీఆర్ఎస్ దుకాణం బంద్ అయినట్లే...**

పైగా ఏనాడూ బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులైతే పోలీసులకు ఫోన్ చేయని కేసీఆర్... తన కొడుకు బామ్మర్థి కేసు గురించి మాత్రం ఏకంగా డీజీపికి ఫోన్ చేసిండంటే అర్థం చేసుకోండి... కేసీఆర్ కు కార్యకర్తలకంటే కుటుంబమే ముఖ్యమని... అందుకే బీఆర్ఎస్ పార్టీ గురించి ఆలోచంచే కార్యకర్తలే కరువయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎప్పటి నుండో పక్కచూపులు చూస్తున్నరు. ఇగ కేసీఆర్ అయితే ప్రజల సమస్యలను, కార్యకర్తల కష్టాలను గాలికొదిలేసి హాయిగా ఫాంహౌజ్ లో రెస్ట్ తీసుకుంటున్నడు. ఎన్నికల్లో మాత్రమే మేకప్ వేసుకుని బయటకొచ్చి అట్లాంటి లీడర్లను ప్రజలెట్లా నమ్ముతారు. బీఆర్ఎస్ పనైపోయింది... అందుకే గ్రాడ్యుయేట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు కూడా దొరకడం లేదు. కనీసం బీఆర్ఎస్ పోటీ చేసే పరిస్థితి కూడా లేదు...

**రేవంత్ రెడ్డి పాదయాత్రపై....**

రేవంత్ రెడ్డి యాదాద్రి జిల్లాలోని సంగెం వద్ద మూసీ కోసం పాదయాత్ర చేస్తున్నడట. నేను నా పాదయాత్రలో ఆ ప్రాంతమంతా తిరిగిన. ప్రజల బాధలు కళ్లారా చూసిన. నేనడుగుతున్నా... రేవంత్ రెడ్డి పాదయాత్ర చేయాల్సింది సంగెం వద్ద కాదు... మూసీ పునరుజ్జీవంతో ఇండ్లు కోల్పోతున్న బాధిత ప్రాంతాల్లో.... అక్కడ తిరిగితే కదా... పేదల కష్టాలు, కన్నీళ్లు తెలిసేది. ఆరు గ్యారంటీల విషయంలో పాదయాత్ర చేసి ప్రజల్లోకి వెళ్లాలి.

**కేటీఆర్ వ్యాఖ్యలపై....**

కేసీఆర్ కొడుకుకు కళ్లు నెత్తికెక్కినయ్. బరితెగించి కండకావరమెక్కి పెద్దా, చిన్నా తేడా లేకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు. ప్రధానమంత్రి పదవికి కనీసం గౌరవం ఇవ్వకుండా మోదీపై నోటికొచ్చిందలా మాట్లాడుతున్నడు. నెత్తికెక్కిన కళ్లను కిందకు దించుతం. ఈ మధ్య కేసీఆర్ కొడుకు సిగ్గు, శరం అన్నీ వదిలేసి బరితెగించి తిరుగుతున్నడు. ఆటో డ్రైవర్ల పొట్టకొట్టి సర్వనాశనం చేసిందే బీఆర్ఎస్... అధికారం పోంగనే సిగ్గు లేకుండా వాళ్ల ధర్నా చేస్తే పోయి మద్దతిస్తున్నడు. సర్పంచులను బిచ్చగాళ్లు చేసిందే బీఆర్ఎస్. అయినా వాళ్లు చేస్తున్న ఆందోళనలో పాల్గొంటున్నడు. నేను ఆందోళన కారులకు చేసే విజప్తి ఒక్కటే... మీ సమస్యలను సృష్టించినోళ్లు కాంగ్రెస్, బీఆర్ఎస్. మళ్లీ వాళ్లను కలిస్తే మీరే చులకన అవుతారు. మీకోసం మొదటి నుండి పోరాడుతున్నది బీజేపీయేనని తెలుసుకోండి... నిజం చెప్పాలంటే కేసీఆర్ కొడుకు పిరికిపంద. ట్విట్టర్లో, మీడియాలో తప్ప ప్రజల్లోకి వెళ్లి ఫైట్ చేసే దమ్ములేనోడు...

**కేటీఆర్ లీగల్ నోటీసులపై....**

కేసీఆర్ కొడుకు ఇచ్చిన లీగల్ నోటీసులకు నేను రిప్లై ఇచ్చిన. అప్పటి నుండి నోరు మూసుకుని కూర్చున్నడు. నేను తప్పుగ మాట్లాడితే మళ్లీ ఎందుకు కౌంటర్ ఇయ్యలే. ఇప్పుడు చెబుతున్నా... నేనే ఆయనకు నోటీసు ఇస్తా... అసలు కేసీఆర్ కొడుకు మాట్లాడే అహంకారపు మాటలకు, మాట్లాడే బూతులకు గంటకో నోటీస్ ఇవ్వొచ్చు. కళ్లు నెత్తికొక్కి మాట్లాడుతున్నడు. త్వరలోనే ఆయనను నేలకు దించుతాం. ఆయన లెక్క నేను అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లోకి రాలే. అయ్య పేరు చెప్పుకుని పదవులు తీసుకోలే.6 గ్యారంటీలపై కొట్లాడే దమ్ము లేనోడు.. రేవంత్ తో కుమ్మక్కైనోడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతానంటే నమ్మేదెవరు? కేసీఆర్ కొడుకుతో పోలిస్తే అంతో ఇంతో క్రెడిబిలిటీ ఉన్న లీడర్ హరీశ్ రావే.

# ఆలయాలపై దాడులు చేసే వారందరిపై పిచ్చోళ్లుగా ముద్ర వేస్తరా?

- కాంగ్రెస్ కు హిందువులు ఓట్లేయలేదా?
- ఏడాదిలో వందకుపైగా ఆలయాలను ధ్వంసం చేసినా పట్టించుకోరా?
- హిందువులకంటే ఒక వర్గం ఓట్లే కాంగ్రెస్ కు ఎక్కువా?
- సీఎంగారూ... మీ పుట్టినరోజు నూరేళ్లు హాయిగా ఉండండి
- ఈరోజైనా ఆలయాలను ధ్వంసం చేసే వాళ్లపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించండి
- లేనిపక్షంలో హిందువులంతా తిరగబడే రోజులు రాబోతున్నయ్
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరిక
- శంషాబాద్ ఎయిర్ పోర్టు కాలనీలో హనుమాన్ ఆలయం సందర్శనం
- బీజేపీ కార్యకర్తలతో కలిసి నవగ్రహాల ధ్వంస పై ఆరా



**శంషాబాద్ వెలుతురు నవంబర్ 08:**
కాంగ్రెస్ పాలనలో హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని పిచ్చోళ్లుగా ముద్రవేసి వదిలేస్తున్నారని ధ్వజమెత్తారు. కేవలం హిందూ దేవాలయాలు, హిందువులపై మాత్రమే పిచ్చోళ్లు దాడులు చేస్తరా? ఇతర ప్రార్ధన మందిరాల జోలికి వెళ్లరా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి హిందువులు ఓట్లేయలేదనుకుంటున్నారా? ఒక వర్గం ఓట్ల కోసం దేవాలయాలపై, హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోరా? అని ప్రశ్నించారు. ఇకపై ఆలయాలపై దాడులు చేస్తే కఠిన చర్యలుంటాయని సీఎం హెచ్చరికలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హిందువులంతా ఏకమై ప్రభుత్వంపై తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరించారు.

శుక్రవారం రోజున శంషాబాద్ ఎయిర్ పోర్టు కాలనీకి వచ్చిన బండి సంజయ్ కుమార్ స్థానిక బీజేపీ నేతలతో కలిసి హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం నవగ్రహాల ధ్వంసంపై ఆరా తీశారు. అనంతరం బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాశ్ రెడ్డి, అధికార ప్రతినిధి జె. సంగప్ప, బోసుపల్లి



ప్రతాప్, బొక్క నర్సింహా రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి, తూళ్ళ నర్సింహా గౌడ్ తోపాటు స్థానిక నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు.

కాంగ్రెస్ పాలనలో హిందువులకు, దేవాలయాలకు రక్షణ లేకుండా పోయింది. ఏడాదిలో వరుసగా ఆలయాలపై దాడులే నిదర్శనం. భాగ్యనగరంలోని సంతోష్ నగర్ రక్షాపురంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం చేస్తే చర్యల్లేవ్... గోషామహల్ నియోజకవర్గంలో దుర్గామాత విగ్రహాన్ని ధ్వంసం చేస్తే చర్యల్లేవ్... మాసబ్ ట్యాంక్ వద్ద దుర్గామాత విగ్రహం ఎదుట గోవు మాంసం పడేసి అపవిత్రం చేస్తే చర్యల్లేవ్.. అంబర్ పేట లో మహంకాళి అమ్మవారి విగ్రహం ధ్వంసం చేస్తే చర్యల్లేవ్.. పంజాగుట్టలో పోచమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేస్తే చర్యల్లేవ్.. సికింద్రాబాద్ కుమ్మరి వాడలో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేస్తే చర్యల్లేవ్... ఇక్కడ శంషాబాద్ హనుమాన్ టెంపుల్ లో నవగ్రహాలను ధ్వంసం చేస్తే చర్యల్లేవ్. ఇగ రాష్ట్రవ్యాప్తంగా హిందువులపై దాడులు చేస్తే చర్యలు అసలే లేవు...



ఇగ రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలపై జరుగుతున్న దాడులకు లెక్కేలేదు....శామీర్ పేట తూంకుంట లో వినాయకుని విగ్రహాన్ని ధ్వంసం చేస్తే పట్టించుకోరు. మేడ్చల్ లో రాముల వారి విగ్రహాన్ని కూల్చేస్తే చర్యల్లేవ్. కామారెడ్డి జిల్లా కేంద్రంలో దేవత మూర్తి విగ్రహాలను అధికారులు కూల్చేసి హిందువులపై దాడి చేస్తే పట్టించుకోరు. మెదక్ జిల్లా రాయలపూర్ గ్రామంలో హనుమాన్ విగ్రహాన్ని బావిలో పడేస్తే చర్యల్లేవ్. సిద్దిపేట జిల్లా వర్గల్ లో పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేస్తే చర్యల్లేవ్.. దుండిగల్ లో అమ్మవారి విగ్రహం, బొల్లారంలోని బొంతపల్లి లో హనుమాన్ విగ్రహం, మక్తల్ పట్టణంలో గణేష్ విగ్రహాలను, వికారాబాద్ జిల్లా కోటిపల్లి లో నవగ్రహాలను, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వినాయక విగ్రహాలను ధ్వంసం చేశారు. నిజామాబాద్ జిల్లా దోస్ కల్ లో అమ్మవారి విగ్రహాలను, మహేశ్వరం నియోజకవర్గంలోని గట్టుపల్లిలో హనుమంతుడి ఆలయాన్ని ధ్వంసం చేస్తే అసలే చర్యల్లేవ్.. ఇట్లా చెప్పుకుంటూ కాంగ్రెస్ 10 నెలల పాలనలో వందకుపైగా ఆలయాలను ధ్వంసం చేశారు. హిందువులపై దాడులు చేశారు...

నేనడుగుతున్నా....దేవాలయాలపై దాడులు చేసేటోళ్లను పిచ్చోళ్లని ముద్ర వేసి వదిలేస్తారా? పిచ్చోళ్లకు హిందూ దేవాలయాలపైనే దాడులు చేస్తారా? ఇతర ప్రార్ధనా మందిరాల జోలికి వెళ్లరా? లవ్ జిహాద్, జిహాద్, ఆలయాల ధ్వంసం పేరుతో హిందువులపై దాడులు జరుగుతున్నయ్. కాంగ్రెస్ పాలనలో హిందువులకు రక్షణ



లేకుండా పోయింది. ఇది మంచి పద్దతి కాదు.. దేవాలయాలపై దాడులు జరుగుతుంటే మీరు చర్యలు తీసుకోరా?... మేం మాట్లాడితే దాడులు చేస్తరా? తమకు తాము రక్షించుకోవడానికి హిందువులంతా రక్షక దళాలు ఏర్పాటు చేసుకోవాల్సిన దుస్థితి పరిస్థితి వచ్చింది. రోడ్డుపైకి ఎక్కి ఆందోళన చేసే స్థాయికి వచ్చారు. కాంగ్రెసోళ్లకు హిందువులు ఓట్లేయలేదా? వాళ్ల పక్షాన మాట్లాడాల్సిన అవసరం లేదా? ఒక వర్గం ఓట్ల కోసం హిందువులపై దాడులు చేస్తున్నా, ఆలయాలను ధ్వంసం చేస్తున్నా పట్టించుకోరా?పరిస్థితి ఇట్లనే ఉంటే హిందువులు కాంగ్రెస్ పార్టీపై తిరగబడే పరిస్థితి వచ్చింది... అది రాకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నా...

ఇయాళ సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు... ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నా. ఈ సందర్భంగా హిందూ దేవాలయాల జోలికి పోతే కఠినాతికఠినంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా... అదే సమయంలో హిందువులందరికీ విజప్తి చేస్తున్నా... ఈ దాడులను ఇంకా భరిద్దామా? తెలంగాణలో హిందువుల పరిస్థితి ఏ విధంగా తయారైందో ఆలోచించండి. దేవాలయాలు ధ్వంసమైతే బిచ్చమేస్తాం... చూసుకోండని ప్రభుత్వం భావిస్తోంది. మీరు వేసే బిచ్చంతో ఆలయాలను నడిపే పరిస్థితి హిందువులకు ఉందనుకుంటున్నారా? మీరు ఇట్లనే ఉంటే మేం కూడా ప్రజాస్వామ్యబద్దంగా ఎదుర్కొంటాం. ఏం చేయాలో అది చేస్తాం. అంత వరకు పరిస్థితి తీసుకురానీయొద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నా. రోహింగ్యాలకు షెల్టర్ ఇచ్చింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులే. శాంతి భద్రతల అంశం రాష్ట్ర పరిధిలోనే ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.

# నరసింహస్వామి సన్నిధిలో రేవంత్ రెడ్డి జన్మ దినోత్సవం

## ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు



రాపర్తి భాస్కర్ గౌడ్

**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 8:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని శుక్ర వారం నాడు దర్శించుకున్నారు. ఉదయం యాదగిరిగుట్ట చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అర్చకులు పూర్ణకుంభంతో సీఎం రేవంత్ రెడ్డి కి స్వాగతించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు సీఎం రేవంత్ రెడ్డి కి వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు. అధికారులు. ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులపై సైబర్ నేరగాళ్ల వల

## ఉద్యోగాల పేరుతో భారీగా వసూళ్లు

## కంబోడియా తరలించి సైబర్ నేరాల ఉచ్చులోకి దింపేపని

**హైదరాబాద్,నవంబర్8( వెలుతురు):**



తెలంగాణలో సైబర్ క్రైమ్ నేరాల కోసం ఓ ముఠా నిరుద్యోగులకు వల వేసి కంబోడియా తరలిస్తుంది. కంబోడియాలో ఉద్యోగాల పేరిట చేర్చుకున్న తర్వాత వారిని బలవంతంగా సైబర్ క్రైమ్ నేరాలు చేయాలని బలవంతం చేస్తారు. ఈ క్రమంలోనే ఓ బాధితుడు చిక్కుకోగా అతడి నుండి అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సిరిసిల్లకు చెందిన ఓ యువకుడిని ఉద్యోగం పేరిట ఆ ముఠా కంబోడియా పంపింది. కంబోడియా చేరుకోగానే చైనాకు చెందిన సైబర్ క్రైమ్ ముఠాలకు యువకుడిని అప్పజెప్పారు. ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, వీసాఫీజు అంటూ కంబోడియాకు పంపేముందు ఆ ముఠా యువకుడి నుండి లక్ష నలభై వేలు వసూలు చేసింది. అయితే, కంబోడియా చేరుకోగానే యువకుడి వద్ద పాస్ పోర్టును లాక్కుని సైబర్ నేరాలు చేయాలంటూ ఒత్తిడి తెచ్చారు. దీంతో ఆ బాధిత యువకుడు తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. సిరిసిల్లకు చెందిన యువకుడి తల్లి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు యూపీకి చెందిన సదకత్ ఖాన్ ను అరెస్ట్ చేశారు. ఈ ముఠా బారిన సుమారు 500 నుండి 600 మంది చిక్కుకున్నట్లు సమాచారం.




# సంపాదకీయం..

## విద్యా,వైద్యరంగాలపై నిర్లక్ష్యం తగదు !

అందరికీ ఉచిత విద్య, వైద్యం అన్నది ఎండమావిగానే మారుతోంది. ఈ రంగాలపై బడ్జెట్ కేటాయింపులు పెంచి బలోపేతం చేద్దామన్న ఆలోచన ఏ ప్రభుత్వానికి ఉండడం లేదు. అదితెలంగాణ కావచ్చు, ఎపి కావచ్చు..విద్యావైద్యరంగాలను అంటరానివిగా చూస్తున్నారు. ఈ రెండు రంగాల బలోపేతంతో వ్యవస్థను మార్చవచ్చు. ప్రజల్లో సామాజిక పరివర్తన తీసుకుని రావచ్చు. కానీ ఏ ప్రభుత్వం కూడా అలా చేయడం లేదు. సర్కార్ బళ్ల గొప్పదనం గురించి పదేపదే చెబుతున్న సిఎం రేవంత్రెడ్డి ఇందుకు తగ్గట్లుగా అడుగులు వేయడం లేదు. మేధావులను సంప్రదించడం లేదు. ప్రజలతో చర్చించడం లేదు. గురుకులాల వల్ల తల్లి దండ్రుల ప్రేమకు పిల్లలు దూరం అవుతున్నారంటున్న సిఎం రేవంత్ వీటిని మార్చే అవకాశం ఉన్నా అలా చేయడం లేదు. నిజానికి గతంలో ఉజ్వలంగా వెలిగిన ప్రభుత్వ స్కూళ్లు ఎందుకు వట్టి పోతున్నాయో పట్టించుకోవడం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఒకనడా గ్రామాల వైద్య సేవలను తీర్చేవి. కానీ ఇప్పుడవి కనుమరుగు అయ్యాయి. ప్రతి గ్రామంలో స్కూళ్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తే తప్ప గ్రామాలు బలపడవు. అందిరీకి, విద్య, ఆరోగ్యం అందడం లేదని ప్రభుత్వం గుర్తించడం లేదు. పాఠశాలలను అన్నరకాలుగా బలోపేతం చేసి, అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు అయితే ఏ సమస్యా రాదు. స్కూళ్లను అన్ని విధాలుగా పటిష్టం చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 28 సమీకృత గురుకులాల ఏర్పాటు పథకం ద్వారా విద్యారంగం బలోపేతం అవుతుందన్న మాటల్లో నిజం లేదు. పాఠశాల స్థాయిలో విద్యను బలోపేతం చేయడం మాని ఇలాంటి గురుకులాలతో అందరికీ విద్యను అందచేయడం సాధ్యం కాదు. ఓ రకంగా చెప్పాలంటే ప్రభుత్వం అందరికీ సమాన విద్య అనే బాధ్యతల నుంచి వైదొలగడంగానే చూడాలి. కేవలం ఈ గురుకులాలతో కాంట్రాక్టర్లను బతికించడం తప్ప మరోటి కాదు. అవే డబ్బులతో గ్రామాల్లో ఉన్న స్కూళ్లను పరిశభ్రంగా ఉంచుతూ వసతులు కల్పిస్తే అంతకు మించిన సౌకర్యాలు అక్కర్లేదు. ఇంచుమించు గత పదేళ్లుగా కేసీఆర్ అనుసరించిన సామాజిక గురుకులాలకు రేవంత్ ప్రవేశ పెడుతున్న పథాకానికి పెద్దగా తేడాలేదు. గత పదేళ్ళుగా గురుకులాల పేరుతో కేసీఆర్ చేసిన విద్యారంగ విధ్వంసానికి పాల్పడ్డారు. గురుకులాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ప్రచారార్భాటాలతో మభ్య పెట్టారు. వాటి ఫలితమే ఇప్పుడు చూస్తున్న సమస్యలు. గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ మొదలు అన్ని సమస్యలు కెసిఆర్ ప్రభుత్వం కారణంగా చెప్పుకోవాలి. తొలుత కేసీఆర్ కేజీ టూ పీజీ అంటూ ఊదరగొట్టారు. ప్రచారం చేసి తుస్సుమనిపించారు. ఈ క్రమంలో అసలు విద్యను పక్కనపెట్టి కుల ప్రాతిపదికన గురుకులాల ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. కులాల వారి విద్య వల్ల పిల్లల్లో విభేదాలు రావడం సహజంగానే ఉన్నాయి. కులమతాలకు అతీతంగా అందరికీ విద్య అన్నది కేవలం పాఠశాలల ద్వారానే సాధ్యం. దీనిపై ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టడం లేదు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కూడా నేటికీ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు గ్రామాల్లోకి చొచ్చుకు వచ్చాయి. ఊరూరా కాన్వెంట్ స్కూళ్లకు పంపడం అలవాటు చేసుకున్నారు. మరోపక్క గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని నియమించి సరైన విద్యా సామర్థ్యాలు అందించడంలో విఫలం కావడం కారణంగా అవి కూడా కళ తప్పాయి. మరోపక్క ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సంఖ్యలో విద్యార్థులు లేక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తరగతి గదుల్లో కాలక్షేపం చేసే పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితిని గతంలో విమర్శించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అయినా దృష్టి పెట్టలేదు. గ్రామాల్లో ఉన్న బడుల్లో సౌకర్యాలు కల్పించి, విద్యార్థుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవాల్సిందిపోయి, ఈ సమీకృత గురుకులాల ఆలోచన చేయడం ద్వారా మొత్తం వ్యవస్థనే ధ్వంసం చేస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పేరుతో ఏవో వేళ్ళ మీద లెక్కపెట్టే పాఠశాలల్ని ప్రారంభించి అంతర్జాతీయ ప్రమాణాల పేరుతో వంచన చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో విద్యారంగం మరీ కుదేలవడం ఖాయం. పెద్ద సంఖ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల మూతపడడానికి ఇవి తోడ్పడతాయి. విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడిచేందుకే పాలక పక్షాలు ఇలాంటి కసరత్తులు అన్నీ చేస్తున్నాయన్న భావన కలుగుతోంది. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీల మూలంగా గ్రామీణ పేదలు, మురికి వాడల ప్రజలు, సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి ఎందరికి న్యాయం జరుగుతుందీ అనేది ప్రశ్నార్థకమే!? మెరిట్ ప్రాతిపదికన ఏ కొద్దిమందికో అంతర్జాతీయ ప్రమాణాల భ్రమలో విద్యను అందిస్తామని చెప్పి మెజారిటీ వర్గాలకు అన్యాయం చేయడమే జరుగుతుంది. లక్షలాది సంఖ్యలో ఉన్న ప్రభుత్వ విద్యార్థులను గాలికొదిలి తెలివైన వారిని కొందరిని ఎంపిక చేసి మరింత మెరుగైనవారిగా మారుద్దామన్న ప్రయత్నాలు మాత్రం జరుగుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మారుస్తామని ప్రకటనలు ఇచ్చారు. ఆ మేరకు నిబద్ధత కలిగిన ఆకునూరి మురళి లాంటి మాజీ ఐఏఎస్ అధికారిని చైర్మన్‌గా, తెలంగాణా రాష్ట్రంలో విద్యారంగంలో ఎంతో అనుభవం ఉన్న మేధావులను కమిటీ సభ్యులుగా విద్యా సలహా మండలిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతవరకు బాగానే ఉంది. మరి ఆ కమిటీ సిఫార్స్ లేకుండా విద్యార్థుల సంఖ్యను ఎలా పెంచగలుగు తుందన్నది చెప్పాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పద్ధితో నడవడం మాని, ప్రజలకు అవసరపడే, అందుబాటులో ఉండే స్కూళ్లను బలోపేతం చేయాలి. అలాగే ఆరోగ్యశ్రీతో పనిలేకుండా వైద్యరంగాన్ని బలోపేతం చేయాలి. అప్పుడే సంకల్పం నెరవేరుతుంది.

# నిజాయితీ కొరవడుతున్న కేసులు

### అసలు దోషులను పట్టించుకోని బిజెపి ప్రభుత్వం




**న్యూఢిల్లీ,నవంబర్8( వెలుతురు):** రజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు కొనసాగుతున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయలేదని అంటుఎన్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలోనే ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయినా.. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగపరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీల్లో ఆందోళన చెందుతున్నాయి. పొంగులేటి, గ్రంధి శ్రీనివాస్ లాంటి వారిని తప్ప పెద్ద తలకాలయ జోలికి వెళ్లడం లేదు. దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తాజా నిదర్శనం. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడి విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ప్రత్యేకహోదా కోసం నిలదీసినందుకు ఇడి తనను వేధిస్తోందంటూ గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఏకంగా రాజకీయాలకు గుడ్‌బై చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించేవారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయితే, నేరం రుజువై శిక్ష పడింది మాత్రం కేవలం 10 మందికి మాత్రమే! గడిచిన 18 ఏళ్లలో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఏ) కింద 5,422 మందిపై ఇడి కేసులు పెట్టి దర్యాప్తు చేయగా, 23మందికి మాత్రమే శిక్ష పడింది. ఇది కేవలం 0.5శాతం మాత్రమే! దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణంగానే అంతా ఇడి అంటే భయపడుతున్నారు. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది.

# బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల రక్షణ

### తక్షణ చర్యలు తీసుకునేలా ఒత్తిడి పెంచాలి



**న్యూఢిల్లీ,నవంబర్8( వెలుతురు):** బంగ్లాదేశ్ హిందువుల పరిస్థితులపై ప్రభుత్వం, ఇక్కడి విపక్ష నేతలు పెద్దగా స్పందించడం లేదు. అక్కడ హిందువుల తమపై దాడులకు నిరసనగా ఇటీవల వరుసగా ర్యాలీలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత్‌లో చీమ చిటుక్కుమన్నా మైనార్టీల గురించి ప్రస్తావించే ప్రపంచ దేశాలు, కమ్యూనిస్టులు కూడా స్పందించడం లేదు. బంగ్లాదేశ్ లో ఇటీవల హింసాత్మక ఘటనలకు బలైన వారి చిత్రాలు హృదయ విదారకంగా ఉన్నాయన్నారు. బంగ్లాదేశ్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ప్రదీప్ భౌమిక్‌ను పగటి వెలుగులో క్రూరంగా హ్యాకింగ్ చేయడం నుంచి హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం వరకు మైనారిటీలను దారుణంగా చంపడం, హిందూ మైనారిటీలపై క్రైస్తవులు, బౌద్ధులపై హింసను లక్ష్యంగా చేసుకోవడం వరకు,అహ్మదీయులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. బంగ్లాదేశ్‌లో తక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. శాంతి భద్రతలను పునరుద్ధరించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి హెచ్చరికలు చేయాలి. బంగ్లాదేశ్‌లోని మైనారిటీలు, హిందువులందరికీ భద్రత, భద్రతతో పాటు స్థిరత్వం కోసం భారత్ ఒత్తిడి పెంచాలి. బంగ్లాదేశ్‌లో హిందువుల ఆలయాలు, ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడిని నిరసిస్తూ ఢాకా, తదితర ప్రాంతాల్లో వేలాదిమంది హిందువులు ఆందోళనలు నిర్వహించారు. మైనారిటీలను వేధిస్తున్నవారిపై విచారణ వేగవంతానికి ప్రత్యేక ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో 10 శాతం సీట్లను మైనారిటీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసాత్మక దాడులు పెరగడాన్ని నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వివిధ మానవహక్కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వద్ద కూడా ఆందోళన నిర్వహించారు. కాగా, దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్ని బంగ్లాదేశ్ తాత్కాలిక నేత మొహమ్మద్ యూనస్ ఖండించారు. హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులను కాపాడవలసిందిగా యువతను కోరారు.

# తెలంగాణలో బిసి కులగణన

### నేటినుంచ ఇంటింటి సర్వే



**హైదరాబాద్,నవంబర్8( వెలుతురు):** తెలంగాణ అసెంబ్లీలో బీసీ కులగణన 9వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. నేటినుంచి ఇంటింటి సర్వే ద్వారా వివరాలు సేకరిస్తారు. దీనిపై మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. కుల గణన చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటిని, కులాన్ని సర్వే చేసి.. ప్రజల ఆర్థిక స్థితి గతులు తెలుసుకుంటామని అన్నారు. సర్వేలో అన్ని వివరాలు పొందు పరుస్తామని.. సర్వ రోగ నివారిణిలా సర్వే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోని సంపద, రాజ్యాధికారం జనాభా దామాషా ప్రకారం దక్కాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందు కోసమే ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కుల గణన చేస్తామని చెప్పాం. రాష్ట్రవ్యాప్తంగా కులగణనతో పాటు సోషల్, ఎకానమిక్, ఎడ్యుకేషన్, పొలిటికల్, ఎంఎ÷-లాయిమెంట్ అంశాలపై సర్వే చేస్తాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటిని, అన్ని కులాలు, ఆర్థిక స్థితిగతలపై సర్వే నిర్వహిస్తాం. ఈ సర్వే ద్వారా సంపదను అన్ని వర్గాలకు జనాభా దమాషా ప్రకారం ఎలా పంచాలన్న దానిపై ప్రణాళికలు తయారు చేస్తాం. సామాజిక ఆర్థిక రాజకీయ మార్పునకు పునాదిగా తెలంగాణ మారబోతుందని భట్టి తెలిపారు.

# బరి తెగిస్తున్న కెనడా...



**న్యూఢిల్లీ, నవంబర్8( వెలుతురు):** ఖలిస్తానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యను అడ్డం పెట్టుకుని భారత్‌ను విశ్వ వేదికపై దోసిగా నిలబెట్టేందుకు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రయత్నిస్తున్నారు. ఇందుకు భారత వ్యతిరేక దేశాలను కూడగట్టుకుంటున్నారు. భారత ఎదుగుదలను ఓర్వలేని దేశాలు నెనడాను రెచ్చగొడుతున్నాయి. ఈ క్రమంలో ట్రూడో స్వామి కార్యంతోపాటు స్వకార్యం నెరవేర్చుకునే పనిలో పడ్డారు. వచ్చే ఏడాది జరిగే కెనడా ఎన్నికల్లో మరోసారి గెలిచేందుకు ఆ దేశంలో 7 శాతం ఉన్న సిక్కుల మద్దతు కోసం భారత్‌పై పదే పదే నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. భారత్ గురించి అమెరికా మీడియాకు లీకేజీలు ఇస్తున్నారు. ఈ క్రమంలో భారత్? కెనడా మధ్య దౌత్య సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి. ఖలిస్థానీ ఉగ్రవాదులు ఇదే అదనుగా రెచ్చిపోతున్నారు. తాజాగా కెనడాలోని బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయం లక్ష్యంగా దాడులు చేశారు. భక్తులపైనా దాడి చేశారు. దీనిని ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్రంగా పరిగణించారు. తమ దేశంలోని ప్రజలు అన్ని మతాలను పాటించే హక్కును కాపాడతామని పేర్కొన్నారు. ఈ దాడులు ఏమాత్రం మంచిది కాదన్నారు. వెంటనే బ్రాంప్టన్‌లోని ఆలయం వద్ద భద్రతను పటిష్టం చేశారు. ఈ ఘటపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.ఇదిలా ఉంటే.. ఆలయం కాంప్లెక్స్‌లో కొందరు ఖలిస్థానీలు భక్తులపై దాడులు చేస్తున్న వీడియో వైరల్‌గా మారింది. దీనిపై పీల్ రీజినల్ పోలీస్ విభాగం ప్రతినిధి మాట్లాడారు. తాము ఇంత వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని తెలిపారు. ఘర్షణలకు కారణాలు చెప్పలేకపోయారు. ఈ దాడులపై కెనడా ప్రతిపక్ష నేత, కన్జర్వేటివ్ పార్టీ నేత ప్రియర్రె పొయిలీవ్రే స్పందించారు. అందరి మత విశ్వాసాలను పాటించే స్వేచ్ఛ ఉండాలన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ గందరగోళ పరిస్థితులకు ముగింపు పలుకుతానని స్పష్టం చేశారు. మరోవైపు కెనడా ఎంపీ చంద్రార్య స్పందిస్తూ కెనడాలో ఎంత తీవ్రస్థాయిలో హింసాత్మక తీవ్రంఆదం పెరిగిపోయిందో తెలియడానికి ఈ ఘటన నిదర్శనమని తెలిపారు. కెనడాలో హిందువుల ముందుకు వచ్చి తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు. కెనడాలో తీవ్రవాద శక్తులు రాజకీయాల్లోకి, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాల్లోకి కూడా చొరబడ్డాయని ఆరోపించారు. దాడులపై ఎంపీ కెవిన్ వూంగ్ స్పందిస్తూ తీవ్రవాదులకు క ఎనడా సురక్షిత ప్రదేశంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. హిందువులు, క్రిస్టియన్లు, యూదులతను రక్షించడంలో కెనడా నాయకులు విఫలమయ్యారని విమర్శించారు.ఇదిలా ఉంటే.. దాడులు చేసినవారిపై చర్యలు తీసుకుంటామని బ్రాంప్లన్ మేయర్ పాక్ర్ బ్రౌన్ హామీ ఇచ్చారు. మత స్వేచ్ఛ అనేది కెనడాలో మౌలిక విలువకు చిహ్నమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి ప్రార్థనా మందిరాల వద్ద సురక్షితంగా ఉండాలని సూచించారు. ఒంటారియో సిఖ్స్ అండ్ గురుద్వారా కౌన్సిల్ కూడా ఈ హింసను ఖండించింది. హింసకు తమ మతంలో స్థానం లేదని తెలిపింది. దీనిపై అధికారుఉల దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరింది.ఇదిలా ఉంటే బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయం వెలుపల నిర్వహిస్తున్న కాన్సులర్ క్యాంప్‌పై ఖలిస్థానీ మద్దతుదారులు దాడి చేయడాన్ని ఒట్టావాలోని ఇండియన్ హైకమిషన్ ఖండించింది. దీని వెనుక భారత వ్యతిరేక శక్తులు ఉన్నాయని ఆరోపించింది. గతంలో మాదిరిగానే ఒట్టావాలోని హైకమిషన్, వాంకోవర్, టోరంటోలోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా సాధారణ కార్యకలాపాల నిమిత్తం క్యాంపులను నిర్వహిస్తోంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో భద్రత పెంచాలని కెనడా అధికారులు కోరారు. మోడీ ఆగ్రహం : కెనడాలోని హిందూ భక్తులపై ఖలిస్థానీ గ్రూప్ నకు చెందిన కొంత మంది వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. బ్రాంప్టన్ లో ఉన్న హిందూ సభా దేవాలయంలో భక్తులపై ఖలిస్థానీలు దాడి చేశారు. కెనడాలో హిందూ భక్తులపై, హిందూ దేవాలయంపై జరిగిన దాడి పట్ల ప్రధాని మోడీ తీవ్రంగా స్పందించారు. ట్విట్టర్ వేదికగా ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. "ఉద్దేశపూర్వకంగా హిందూ దేవాలయం మీద జరిగిన దాడిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. కెనడాలో భారత దౌత్యవేత్తలను బెదిరింపులకు గురిచేసే పిరికిపంద యత్నాలుగా భావిస్తున్నాను. ఇలాంటి హింసాత్మక చర్యలు భారత స్థైర్యాన్ని ఏమాత్రం దెబ్బతీయలేవు. కెనడా ప్రభుత్వం ఈ ఘటనపై చట్టపరంగా వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను" అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. కెనడా, భారత్ నడుమ దౌత్య వివాదం చెలరేగిన నేపథ్యంలో ప్రధాని మోడీ తొలిసారి స్పందించారు.లోని హిందూ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకొని వేర్పాటువాద గ్రూపులు దాడికి తెగబడటం పట్ల భారతీయ విదేశాంగ శాఖ సీరియస్ గా స్పందించింది. కెనడాలో భారతీయుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. "కెనడాలోని హిందూ దేవాలయం మీద, హిందూ భక్తుల మీద ఉగ్రవాదులు, వేర్పాటువాదుల హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ తరహా దాడుల నుంచి అన్ని ఆలయాలను కాపాడాలని కెనడా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. హింసకు కారకులైన వారిని శిక్షిస్తారని మేం భావిస్తున్నాం. కెనడాలో మా దేశ ప్రజల భద్రత గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నాం. భారతీయులకు కాన్సులర్ సేవలు అందించే దౌత్యవేత్తలు ఈ తరహా బెదిరింపులకు తలొగ్గరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి" అని విదేశాంగశాఖ తేల్చి చెప్పింది.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..



**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 8:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.రవి, షౌకత్ అలీ మున్నా, అరుణ, యాదగిరి, అగ్రవాసు, పి.మహేష్, నరసింహులు, సిద్దయ్య, వాలి నాగేశ్వరరావు, మజర్, బషీర్, మహేష్, రవీందర్, రామకృష్ణ, బి.శ్రీనివాస్, రాజుగౌడ్, వెంకటకృష్ణ, నాగయ్య గౌడ్, బాలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన పేరిట ప్రజలను తప్పుదోవ పట్టిస్తే సహించేది లేదు

### -ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 8:**
బీసీ కులగణన పేరిట ప్రజలను మోసం చేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే కృష్ణారావు ఇంటి వద్ద జిహెచ్ఎంసి అధికారులు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిసి కులగణన సర్వేను స్వాగతిస్తున్నామని అన్నారు. కానీ ఎమ్మెల్యేలకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా అసెంబ్లీ పెట్టకుండా సొంత నిర్ణయాలతో ప్రభుత్వం సర్వేను చేపట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలకు ఉన్న అనుమానాలను అడుగుతుంటే ఎమ్మెల్యే ఏమి చెప్పలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. బిసి సర్వేలో కులం వివరాలు కాకుండా ఆస్తుల వివరాలు, అకౌంట్ వివరాలు తెలుసుకొనడం 56 పేజీల పుస్తకం సర్వే కొరకునా ప్రజలను మోసం చేయుటకు సర్వే చేస్తున్నారా అని ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. కానీ బిసిలకు అన్యాయం జరిగితే మాత్రం బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని ఎమ్మెల్యే కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు బిసి కుల గణనతో పాటుగా ఎస్సి వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, కూకట్పల్లి సర్కిల్ డి.సి కృష్ణయ్య, డివిజన్ అధ్యక్షులు సంతోష్, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..



**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 8:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కార్యాలయం వద్ద కేకు కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తో పాటుగా నాయకులు ఆర్ భగవంతు రెడ్డి , పి ధర్మారావు, జి.శ్రీనివాస్ రెడ్డి , జి.బి. కన్నారావు, యాదగిరి మేస్త్రి, వనం.అంజనేయులు, పి.శంకర్ రెడ్డి, బి .ఎల్లారెడ్డి, సుదర్శన్ పద్మశాలి, సత్యనారాయణ ,జె.శంకర్ రెడ్డి , సుధాకర్ రెడ్డి, జగనలక్ష్మక్క, సులోచన, లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

### విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన జి వి ఆర్..

**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 8:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జనహృదయ నేత, ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు సమక్షంలో మేకల రమేష్ ఆధ్వర్యంలో దయారుగుడా లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణి చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో కూకట్పల్లి బస్టాప్ వద్ద గొట్టిముక్కల వెంకటేశ్వర రావు కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గూడెపు నాగరాజు, శివ చౌదరి గోవింద్ గౌడ్, నాగార్జున, రమణ, సతీష్, జ్యోతి, కృష్ణవేణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాపాలనతో ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది...

### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 8:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపి, గత అధికార పార్టీ అరాచకాలపై పోరాటం చేసి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత రేవంత్ రెడ్డిదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా నాయకుడు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్ లోని గాంధీ విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మూసాపేట్ డివిజన్ లోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఓబీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్ పటేల్, బాలాజీ నగర్ డివిజన్ లోని విజయ దుర్గ టిఫిన్ సెంటర్ వద్ద డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ముస్కిపేటలో యూత్ కాంగ్రెస్ నాయకులు కలికోట శంకర్, బేగంపేట డివిజన్ లోని శ్యామ్ లాల్ బిల్డింగ్స్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలకి ముఖ్య అతిథిగా సత్యం శ్రీరంగం హాజరై కేక్ కట్ చేసి, పండ్లు, పరిశుద్ధ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని, ఆయన పరిపాలనతో హైదరాబాద్ అభివృద్ధి ప్రగతి పథంలో వెళ్లాలని కోరుకుంటున్నానని అన్నారు. బడుగు, బలహీనవర్గాల అభివద్ధే ధ్యేయంగా నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం తపిస్తున్న అపర భగీరదుడని, ప్రజాపాలనతో ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ఘనత రేవంత్ దని, మారుమూల పల్లెలో మొదలైన ఆయన పయనం తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి పీఠం వరకు అసాధ్యాలను సుసాధ్యం చేసుకుంటూ వచ్చిన పయనం మాకు ఆదర్శం కావాలని అన్నారు.



ఇందిరమ్మ రాజ్యంతో ఇంటింటా వెలుగు నింపడానికి నిర్విరామ కృషి చేస్తున్న ప్రజా నాయకుడని, పదేళ్ల రాచరికపు పాలనలో బందీ అయిన తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించి, ఒంటి చేతితో అధికారం సాధించిన తెలంగాణ పులి బిడ్డ మన ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏఎంసి డైరెక్టర్ జమీర్, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, తూము సంతోష్ పటేల్, ఎన్ఎస్ యూఐ సునీల్ యాదవ్, చున్ను పాషా, ఐఎన్టియూసి అధ్యక్షులు నర్సింహా యాదవ్, కర్రెమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, గూడెపు నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు భారతమ్మ, మారుతీ, స్వరూప గౌడ్, జహంగీర్, కలికోట శంకర్, కలికోట బాలరాజు, పవన్, జిబిన్, విట్టల్ రెడ్డి, సుంకన్న, మస్తాన్ రెడ్డి, కనకయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లపు వేణు, రాకేష్, జహంగీర్, యాదగిరి, జాన్, దయానంద్, మోహన్, బబ్బులు, చంద్రకళ, జ్యోతి, లడ్డు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోగస్ ఓట్లను తొలగించండి

### న్యాయవాది గౌండ్ల కృష్ణ గౌడ్

### చేవెళ్ల ఆర్డిఓ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన కందవాడ గ్రామస్తులు



**చేవెళ్ల వెలుతురు నవంబర్ 08**
ఓటర్ల జాబితా నుంచి బోగస్ ఓట్లు తొలగించాలని న్యాయవాది గౌండ్ల కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ గ్రామంలో ఓటర్ల జాబితా నుంచి బోగస్ ఓట్లను తొలగించాలని న్యాయవాది గౌండ్ల కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కందవాడ



గ్రామస్తులు చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, తాసిల్దార్ కృష్ణయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో కొందరు నాయకులు తమ రాజకీయ స్వార్థం కోసం గ్రామానికి ఎలాంటి సంబంధం లేని ఎంఆర్ఎఫ్ కంపెనీలో పని చేసే బీహార్ యూ పి రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు ఆ గ్రామంలో ఓటర్లుగా పేర్లు నమోదు చేయించారు. వారికి మా గ్రామానికి ఎలాంటి సంబంధం లేదు. వారికి ఎలాంటి నిర్ధారణ పత్రాలు లేవని కావున వారిని మా గ్రామం ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో పక్క రాష్ట్రాల వారి ఓట్లను నమోదు చేయించిన వారిపట్ల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయిని శ్యామ్ రాజ్, కన్నయ్య, నేరిగే సంజీవ, వడ్ల శ్రీకాంత్ చారి, మాల రవి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్ లో ఘనంగా సిఎం జన్మ దిన వేడుకలు



**వెలుతురు .హిమాయత్ నగర్. నవంబర్ 8:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలో భాగంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ డివిజన్ లోని బగ్గీ ఖానా చౌరస్తా లో పేదవాళ్ళకి దుప్పట్లు పంపిణీ చేసి అనంతరం కేక్ కట్ చేసి సిఎం జన్మ దిన సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్,జాకి , సందీప్, అశ్విన్, పూర్ణచందర్, జోసఫ్, బాలకృష్ణ, నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

## మార్చురిలో మృతదేహంపై బంగారం చోరీ

**జోగులాంబ గద్వాల,నవంబర్8( వెలుతురు):**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో దారుణం చోటు చేసుకుంది. మార్చురీలో మృతదేహంపై ఉన్న బంగారం చోరీకి గురైంది. గోనుపాడు దగ్గర రోడ్డు ప్రమాదంలో మెరిసా అనే మహిళ మృతి చెందింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు దవాఖానలోని మార్చురీలో ఉంచారు. అయితే మృతదేహాన్ని భద్రపరిచే సమయంలో ఉన్న నగలు తర్వాత కనిపించలేదు. మృతురాలి ఒంటిపై ఉన్న తులం బంగారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దవాఖాన సిబ్బందిపై వారు అనుమానం వ్యక్తం చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆర్థికంగా మెరుగు పడేందుకే సమగ్ర సర్వే: రంగారెడ్డి జిల్లా కలెక్టర్



**వెలుతురు. రంగారెడ్డిజిల్లా. నవంబర్ 8:**
ప్రతి కుటుంబాన్ని సామాజిక, ఆర్థికంగా మెరుగుపరిచేందుకు సమగ్ర ఇంటింటి సర్వే ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం షాద్ నగర్ డివిజన్, ఫరూక్ నగర్ మండలం హాజీపల్లి గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో సర్వే నిమిత్తం అధికారులు సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని సూచించారు. సర్వే సందర్భంగా సమగ్ర వివరాలు తీసుకున్న అనంతరం సంబంధిత ఇంటికి సర్వే పూర్తి చేసినట్లు వేసిన స్టిక్కర్ ను, వాటిపై నమోదు చేసిన ఇంటి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వేకు సంబంధించి ఎన్యూమరేటర్ కు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ పార్థసారధి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తుర్కయంజాల్, వెలుతురు: నవంబర్ 08:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి.పిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ విచ్చేసి అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ మొదటి ముఖ్యమంత్రి అని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలన్నీ రేవంత్ రెడ్డి నెరవేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గుండా శ్రీశైలం, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్, మహిళా ప్రధాన కార్యదర్శి దుగ్గాని శ్యామల, మున్సిపల్ ఎస్.సి.సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్క కిషన్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి వెంకటేష్,నాయకులు ఎరుకలి రవి, సైదులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీనియర్ నాయకులు గొట్టిముక్కల పద్మారావు జన్మదిన వేడుకలు...



**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 8:**
కూకట్పల్లికి చెందిన సీనియర్ నాయకులు, సినీ నిర్మాత గొట్టిముక్కల పద్మారావు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం కూకట్పల్లి లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పద్మారావు నివాసానికి తరలివచ్చి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పలువురు కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కి చెందిన జి పి ఆర్ యువసేన నాయకులు అంబటి రాంబాబు, బాణాల శంకర్, అఖిల్, మేకల రమేష్, జగన్, షహనూర్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లిలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు..



**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 8:**
కూకట్ పల్లి చిత్తరమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన అంకెనపల్లి వారి వివాహ వేడుకలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కూకట్ పల్లి వాస్తవ్యులు అంకెనపల్లి(కురుమ) సుశీల, ఐలేష్ దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమార్తె ప్రీతీ, అల్లుడు బాలరాజ్ వివాహ వేడుకలో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని నూతన వధూవరులను అభినందించి కలకాలం సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు.

## నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహా ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయినేని చంద్రకాంత్ రావు...

**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 8:**



జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన నర్సింహాని వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా వృద్ధులకు అన్నదానం...

**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 8:**




జన హృదయ ప్రజానేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా వివేకానంద వృద్ధాశ్రమం లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యలమంచి ఉదయ్ ఆధ్వర్యంలో వృద్ధులకు, అనాథలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి హాజరై వృద్ధులకు, అనాథలకు అన్నదానం చేసి, వారి సమక్షంలో కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వృద్ధులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కు పండ్ల బుట్ట ను అందించి

### శుభాకాంక్షలు తెలిపిన మల్ రెడ్డి. చిలుకా లు



**వెలుతురు. రంగారెడ్డిజిల్లా. నవంబర్ 8:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన ను శుక్రవారం నాడు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి పండ్ల బుట్టను అందించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపినట్లు గా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.

# సీ.ఎం పర్యటనతో బి.ఆర్.ఎస్ నేతల ముందస్తు అరెస్టులు



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు నవంబర్ 08:** సంస్థాన్ నారాయణపురం మండల బి.ఆర్.ఎస్ నాయకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి పర్యటన లో భాగంగా బి.ఆర్.ఎస్ నాయకులు అడ్డుకుంటారని ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ అడుగుజాడల్లో పోరాటాలను ఆపలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్,తెలంగాణ బిక్షం,ఏర్పుల అంజమ్మ,పానుగోతు పాండు నాయక్,చింతకింది ఉషా, పచ్చిపాల పాపయ్య,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ నూతన భవనం ప్రారంభోత్సవం

## చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 8:** రామన్నపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని 09 నవంబర్ 2024 శనివారం సాయంత్రం నాలుగు గంటలకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా ప్రారంభిస్తారని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు నంద్యాల బిక్షంరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్న ఎస్.కె చాంద్ టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు

## తెలంగాణ ఉద్యమ నాయకులు



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 8:** ఉమ్మడి నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా రామన్నపేట లో ఏర్పాటు చేసే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ రద్దు చేయాలని, మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఒక పిలుపు ఇవ్వగా, టిఆర్ఎస్ నాయకులను నకిరేకల్ నుంచి రామన్నపేట వరకు అక్రమ అరెస్టు చేయడం అదే విధంగా మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా, ఖండిస్తున్నా తక్షణమే రిలీజ్ చేయాలి. రామన్నపేటలో ఏర్పాటు చేసే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని తక్షణమే రద్దు చేయాలి. తెలంగాణ ఉద్యమంలో ఏ రకంగా నైతే పని చేసినమో మరోసారి అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ గురించి ఉద్యమం చేయాల్సి, వస్తుంది. అని సీఎం రేవంత్ రెడ్డి ఆయన పుట్టినరోజు సందర్భంగా, రామన్నపేట ప్రజల ప్రాణాలను రక్షించాలని, అంబుజా సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటును రద్దు చేయాలని, టిఆర్ఎస్ నాయకులను తక్షణమే రిలీజ్ చేయించాలని, టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రామన్నపేట టిఆర్ఎస్ పౌండర్ తెలంగాణ ఉద్యమకారులు ఎస్కే చాంద్ ఒక ప్రకటనలో తెలిపినారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.




**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 8:** వెల్లంకి గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ వద్ద నాయకులు కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఐటిపాముల పెద్దలు, తాళ్లపల్లి సత్తిరెడ్డి, పున్న నరసింహ, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నిమ్మల మధు,నకిరేకంటి రవీందర్, గంజి భాస్కర్, సంజీవరెడ్డి,ఎడ్ల సురేందర్ రెడ్డి, కరకంటి వెంకటేష్, కర్రె రమేష్, మిరియాల వెంకటేష్, ఆవనగంటి మహేష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి మొత్తం 471 దరఖాస్తులు

**హైదరాబాద్,నవంబర్8( వెలుతురు):** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 471 దరఖాస్తులు అందాయి. బిసి వెల్ఫేర్ శాఖకు సంబంధించి 156, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 87, విద్యుత్ శాఖ కు సంబంధించి 75, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 50 ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 04, ఇతర శాఖలకు సంబంధించి 99 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# భూ నిర్వాసితుల అరెస్టులను ఖండించిన దామోదర్ రెడ్డి

**వెలుతురు. చౌటుప్పల్. నవంబర్ 8:** ట్రీ బుల్ ఆర్ భూనిర్వాసితుల సమస్యని పరిష్కరించకుండా ఉన్న నేపథ్యంలో చౌటుప్పల్. వలిగొండ మండలలలో ఏక్కడి అక్కడ భూ నిర్వాసితులు ఆందోళనలు చేసే అవకాశాలు ఉన్నాయని వారి ని పోలీసులు ముందస్తూ అరెస్టులను చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగెంలో మూసి ప్రక్షాళన కార్యక్రమం సందర్బంగా ముందస్తు అరెస్ట్ లను రైతు సంఘము నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించిన కాంగ్రెస్ ప్రభుత్వంకు తగిన గుణపాఠం చెప్పాలని భూ నిర్వాసితుల సంఘం నాయకుడు చింతల దామోదర్ రెడ్డి కోరారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు. త్రి భూల్ ఆర్ ఏర్పాటు లో అనేక సమస్యలు. అక్రమాలున్నాయని దామోదర్ రెడ్డి ఆరోపించారు. భూ




నిర్వాసితులకు న్యాయం చేయాలని ప్రతి రాజకీయ నాయకుడిని కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు.

# నికరంగా ప్రజల పక్షాన పోరాడేది కంమ్యూనిస్టులే

## సీపీఎం జిల్లా కార్యదర్శి యం. డి జహంగీర్

### ఉస్తాహ పూరితంగా జరిగిన సిపిఎం మండల మహాసభ




**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 8:** నికరంగా ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులే అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ తెలిపారు. రామన్నపేటలో స్థానిక ఎస్ఎల్ఎన్ఎస్ మినీ ఫంక్షన్ హాల్ లో సిపిఎం ఎనిమిదవ మండల మహాసభ ఘనంగా జరిగింది. మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేక అశోక్ రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులు సీతారాం ఏచూరి, పిట్టల శ్రీనివాస్ కు పూలమాలవేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ దేశంలో నిస్వార్థంగా, నిజాయితీగా ప్రజల పక్షాన పోరాడుతూ నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఎం అని అన్నారు. కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉన్నప్పుడు ప్రజల గొంతుకై నిలిచే వారిని పెట్టుబడి దారులు పార్లమెంటరీ వ్యవస్థలోకి వచ్చాక డబ్బులు ఉన్నవారు, మాత్రమే చట్ట సభల్లోకి వెలుతున్నారు.పేదల గొంతు వినిపించేవారు. కరువయ్యారన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల పట్ల చిత్తశుద్ధిగా వివరించడం లేదని, మతం పేరుతో వైశాల్యాలు సృష్టిస్తూ రాజ్యాంగాన్ని మార్చే, కుట్ర చేస్తుందని



అన్నారు. దేశ సంపదను దోచుకుంటున్న శత కోటీశ్వరులకు లక్షల కోట్లు రాయితీ లిస్తుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదలపై పెను భారం మోపుపుతున్నారు.రైతు,కార్మిక వ్యతిరేక చట్టాలు తెస్తూ కారోరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన, కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారంటీల అమలు చేయక కాలయాపన, చేస్తూండన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన, పేదలందరికి అందివ్వాలనీ అన్నారు.రామన్నపేటలో కాలుష్య ఆదాని సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా, ఉద్యమపించాలని పిలుపునిచ్చారు.రామన్నపేట మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, సీపీఎం సంఘటిత ఉద్యమాలు నిర్వహిస్తుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, కల్లూరి మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య,వనం ఉపేందర్,ఎస్,ఎఫ్,ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహా చారి,బలగూరి అంజయ్య,బోయిని ఆనంద్,మీర్ ఖాజా అలీ,మండల కమిటీ సభ్యులు జంపాల అండాలు, మామిడి వెంకట్ రెడ్డి, కందుల హనుమంతు,కల్లూరి నగేష్,గన్నెబోయిన విజయభాస్కర్, బావాండ్లపల్లి బాలరాజు,నాగటి ఉపేందర్,వేముల సైదులు,రషీద్,గణేష్,గొరిగే సోములు, గంటపాక శివ కుమార్,గోగు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట కార్ ట్రావెల్ న్యూ హైటెక్ బస్ స్టాండ్ యూనియన్ అధ్యక్షునిగా మరికంటి అంబేద్కర్ ఏకగ్రీవ ఎన్నిక

**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 8** గత కొంతకాలంగా సూర్యాపేట పట్టణంలో ప్రయివేట్ వాహనాలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వారంతా ఈరోజు ఒక అసోసియేషన్ గా ఏర్పడాలనే ఉద్దేశ్యంతో సీనియరైనా మరికంటి అంబేద్కర్ ని అధ్యక్షునిగా ఏకగ్రావంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ.. కులాలకు, మతాలకు అతీతంగా పేద, మధ్య తరగతి వారిని దృష్టిలో ఉంచుకొని సూర్యాపేట బస్టాండ్ వద్ద నడుపుకునే ప్రయివేట్ వాహనాల నిర్వాహకులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని అన్నారు. వాహనాల నిర్వాహకులకు ఎలాంటి సమస్య వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, AICC సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్ ల ఆశీర్వాదంతో అసోసియేషన్ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా



ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలకు సీనియరైనా మైకేల్ శ్రీనివాస్, ఏనుమాముల ప్రసాద్, పర్వతపు కోటాచారి లు ఎన్నికలఅధికారులు గా వ్యవరించి నూతన కమిటీని ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు CH వెంకట్, కొండూరు వీరయ్య, పిల్ల సంతు, ఉదయ్ రెడ్డి, వేణు, యాసారపు సైదులు, కోడూరి శేఖర్, కటారి ఉదయ్ తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# రావుల వారి వివాహ మహోత్సవ వేడుకకు హాజరైన గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్

## అనంతరం పలు శుభకార్యాలకు హాజరైన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్

**కేసముద్రం వెలుతురు నవంబర్ 08:** కేసముద్రం స్టేషన్ కి చెందిన రావుల జయశ్రీ- విజయ్ పాల్ రెడ్డి



దంపతుల కుమారుడు రావుల విశాల్ రెడ్డి వివాహం పెళ్లికూతురు రమ్యతో ప్రొద్దుటూరి జువెల్ గార్డెన్స్ 100 ఫీట్ రోడ్డు వడ్డేపల్లి హనుమకొండలో వివాహం జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కేసముద్రం మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. అదేవిధంగా అర్పణ పల్లి గ్రామానికి చెందిన అమరాజు లలిత-



శ్రీనివాస్ దంపతుల కూతురు యమున వివాహం రంజిత్ కుమార్ తో వివాహం జరగగా ఈ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ అనసూర్య- వెంకన్న దంపతుల కుమారుడు ప్రభాకర్ వివాహం అనుషతో జరగగా వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు సమ్మి గౌడ్.. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రంశెట్టి అశోక్,గాజుల రవి,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ మోడం రాజు కొండపల్లి రాకేష్ రెడ్డి,చీకటి ప్రశాంత్ గౌడ్,మాజీ ఎంపీటీసీ యాదమ్మ,బత్తుల నరేష్,జీజుల సందీప్, కొమ్మనబోయిన రంజిత్, గూడూరు శశి, గుండెబోయిన అశోక్, జెనిగల నవీన్,మెండె రాకేష్,ఎల బోయిన భరత్,కొమ్మనబోయిన యాకాంబరం తదితరులు పాల్గొన్నారు...



# టిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు






**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 8:** రామన్నపేట మండలం టిఆర్ఎస్ పార్టీ నాయకులను, పోలీసులు ఉమ్మడి నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర ఉన్న కారణంగా ముందస్తుగా, అరెస్టు చేసినారు. నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య రామన్నపేట లో ఏర్పాటు చేసే, అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా రద్దు చేయాలని, తెలపడంతో ముందస్తుగా, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యను టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోష బోయిన మల్లేశం .రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి. కళ్లెం స్వామి లను మునుగోడు పోలీస్ స్టేషన్ కు తరలించగా, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్. మాజీ ఎంపిటీసీలు సాల్వేర్ అశోక్, ఎండి ఆమీర్, టిఆర్ఎస్ మండల నాయకులు జాడ సంతోష్, మిర్యాల మల్లేష్ ,బొడ్డు ఐలయ్య,జాడ అమరేందర్ రెడ్డి, కల్లూరి నరేష్, కర్రె రమేష్, తదితరులను, చిట్యాల పోలీస్ స్టేషన్ కు తరలించినారు.మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేష్ ఎడ్ల రామచంద్ర రెడ్డి లను రామన్నపేట పోలీస్ స్టేషన్ కు తరలించినారు.

# బీసీ నాయకుడు తండు సైదులు గౌడ్ అరెస్టును ఖండిస్తున్నాం.

## జాజుల లింగం గౌడ్

**నల్లగొండ వెలుతురు నవంబర్ 08:**






ఒక పేషీకి అటెండ్ కానందుకు న్యాయస్థానం అరెస్టు వారెంట్ జారీ చేయడం జరిగిందని బుధవారం వారంట్ అయితే ఈరోజు 08.10.2024 శుక్రవారం బెయిల్ పిటిషన్ వేయడం జరిగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కౌంటర్ దాఖలు చేయాలి అనడంతో నల్లగొండ మొబైల్ కోర్టు జడ్జి 14 రోజుల రిమాండ్ కి పంపించడం జరిగింది.వారంటైన ఎంతోమందివి,ఎన్నో వందల కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు.రాజకీయ దురుద్దేశంతో కావాలనే బడుగు బలహీన వర్గాల గొంతుక వినిపిస్తున్నాడనీ శనివారం, ఆదివారం సెలవు రోజులను చూసుకొని అరెస్టు చేసి రిమాండ్ తరలించారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.అక్రమ కేసులు బనాయించి బీసీలను అణగ ద్రొక్కాలని చూస్తే భవిష్యత్ లో మీకు పుట్టగతులు లేకుండా చేస్తామని బీసీ సంక్షేమ సంఘం తరపున హెచ్చరిస్తున్నాం. మలేసియాలో మాజీమంత్రి జగదీష్ రెడ్డికి ఘనస్వాగతం..

# MYTA దశాబ్ది ఉత్సవాలకు మాజీమంత్రి జగదీష్ రెడ్డిని ఆహ్వానించిన కమిటీ..

## ఈ నెల 9 న మలేషియా తెలంగాణ అసోసియేషన్ (MYTA) దశాబ్ది ఉత్సవం..

## BRS వర్కింగ్ ప్రెసిడెంట్ KTR తో కలిసి ముఖ్య అతిధులుగా హాజరుకానున్న జగదీష్ రెడ్డి..



**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 9:** మలేషియా తెలంగాణ అసోసియేషన్ (MYTA) దశాబ్ది ఉత్సవాలకు BRS వర్కింగ్ ప్రెసిడెంట్ KTR తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యేందుకు వెళ్లిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కి మలేసియా లో శుక్రవారం ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా MYTA కమిటీ సభ్యులు, ప్రముఖులు కౌలలంపూర్ ఎయిర్ పోర్ట్ లో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ వేడుకలకు వారితో పాటు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్, బూడిద భిక్షమయ్య గౌడ్, BRS పార్టీ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహా రెడ్డి, గుజ్జ యుగేందర్ రావు, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, రచ్చ లక్ష్మి నరసింహ రెడ్డి ఉన్నారు.

# ట్రీ బుల్ ఆర్ బాధితుల వినతి పత్రం ను స్వీకరించిన సిఎం



**వెలుతురు. వలిగొండ, నవంబర్ 8:** వలిగొండ మండలం సంగెం లో మూసి దగ్గర జరిగిన సిఎం సభ స్థలి వద్ద ట్రీ బుల్ ఆర్ బాధితులు ఆందోళన.నిరసనలు తెలిపారు. తక్షణమే స్పందించిన ముఖ్య మంత్రి ట్రీ బుల్ ఆర్ బాధితుల వినతి పత్రం ను స్వీకరించారు. ట్రీ బుల్ ఆర్ ఉత్తర భాగం కుడా ఆలన్మెంట్ పై పునరుఅలోచన చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు .

# నేడు ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపు - కలెక్టర్ నారాయణ రెడ్డి

**వెలుతురు, రంగారెడ్డిజిల్లా, నవంబర్ 8:**



01-01-2025 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు ఓటర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవడానికి ప్రత్యేక క్యాంపు ను ఈనెల 9,10 తేదీలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బూత్ లెవెల్ అధికారులు తమ కార్యాలయాల్లో 9, 10 తేదీల్లో అందుబాటులో ఉంటారని కొత్తగా ఓటర్లు నమోదుతోపాటు, ఓటర్ల లిస్ట్ లో ఉన్న తప్పులను సరి చేసుకోవచ్చని కలెక్టర్ అ ప్రకటనలో వివరించారు. ఓటర్ల జాబితాలో ఏవైనా సవరణలు ఉంటే తప్పులు ఉంటే సరి చేసుకోవచ్చని అన్నారు.

# నూతన సివిల్ సప్లయ్ అధికారిని సన్మానించిన రాచాల



**వనపర్తి జిల్లా వెలుతురు నవంబర్ 08:**

వనపర్తి జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వై పి రమేష్ గారిని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి సివిల్ సప్లయ్ అధికారిగా పనిచేసిన ఇర్ఫాన్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, అతడిని వెంటనే బదిలీ చేయాలని బిసి పొలిటికల్ జెఏసి డిమాండ్ చేయడంతో గురువారం నాడు ప్రభుత్వం అతనిని మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీ చేసి అయన స్థానంలో వై పి రమేష్ గారిని నియమించింది. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ శంకర్ గౌడ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే ను లోపాలు లేకుండా పూర్తి చేయాలి

## : అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**వెలుతురు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, నవంబర్ 8:**

రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను జాగ్రత్తగా ఎలాంటి లోపాలు జరుగకుండా నిర్వహించాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం నిజాంపేట, దుండిగల్ మున్సిపాలిటీ లలో నిర్వహిస్తున్న సర్వేను అదనపు కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు రాధిక గుప్తా మాట్లాడుతూ సర్వే ను జాగ్రత్తగా ఎలాంటి లోపాలు జరుగకుండా నిర్వహించాలని సూచించారు. వివరాలను సేకరించేటప్పుడు కుటుంబయజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను ఎన్యుమరేటర్లకు చూపించేలా ముందుగానే తెలయజేయాలన్నారు. ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి, సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని, మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఇళ్లు ఉండి, ఇతర జిల్లాలలో నివాసముంటున్న వారు స్వచ్ఛంధంగా ఎక్కడైన ఒక చోట మాత్రమే వారి వివరాలు నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లకు అవసరమైనచో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను భద్రపరిచేందుకు అవసరమైన ఫైల్ ఫోల్డర్లను, బ్యాగులను ఎన్యుమరేటర్లకు అందించాలని సూచించారు. అనంతరం దూలపల్లి, బాచుపల్లిలలో గ్రూప్ -3 పరీక్షలకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా పంశీలించారు.

# అలంకారప్రాయంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుంటే రైతు ఉద్యమమే

## మాజీ ఏమ్మెల్యే కిషన్ రెడ్డి

**వెలుతురు, రంగారెడ్డిజిల్లా. నవంబర్ 8:**

వరి కోతలు మొదలై 20 రోజులు దాటిన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా మొదలు పెట్టకపోవడం సిగ్గుచేటని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండిపడ్డారు. రైతుల కుప్పలు పోసుకొని కల్లాల దగ్గర పడికాపులు కాస్తున్న పట్టించుకోకపోవడం ఏంటి అని ప్రభుత్వాన్ని నిలదీశారు. రెండు రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మొక్కుబడిగా ప్రారంభించిన , నేటికీ ఒక్క గింజ కూడా కొనలేదని ఆయన దుయ్యబట్టారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లులను కేటాయించకపోవడంతో కొనుగోలు కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయన్నారు. రైస్ మిల్లర్లకు బ్యాంక్ గ్యారంటీల లింకు పెట్టడంతో వారు ముందుకు రాకపోవడంతో ధాన్యం కొనుగోలుపై అడుగులు



ముందుకు పడడం లేదని ఆయన విమర్శించారు. కరోనా కష్టకాలంలో కూడా గ్రామాలకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేసిన కెసిఆర్ ప్రభుత్వాన్ని రైతులు అడుగడుగున గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికే ఈ పంట కాలానికి రైతుబంధు డబ్బులు ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పంటలను కూడా కొనలేక రైతులను ముంచిందని అన్నారు. దళారులకు , ప్రైవేటు వ్యాపారులకు మేలు చేయడానికి , 500 బోనస్ ఎగ్గొట్టడానికి కొనుగోళ్లు చేయడం లేదని ఆయన ధ్వజమెత్తారు. సోమవారం లోగా ధాన్యం కొనుగోలు ప్రారంభించకుంటే కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తు వెంకటరమణా రెడ్డి, ఏర్పుల చంద్రయ్య, బుగ్గ రాములు, చీరాల రమేష్, మొద్దు అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న చిన జీయర్ స్వామి



**శంకర్ పల్లి వెలుతురు నవంబర్ 8**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి పదవ వార్డు సింగపురంలో నూతనంగా నిర్మించిన మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి వారి శిఖరాధ్వజ విగ్రహ నాభిశీల (బొడ్రాయి) ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో శుక్రవారం త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి పాల్గొన్నారు. ఉదయం వేద పారాయణం గోపూజతో కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ఆవాహిత దేవత పూజలు, అదివాసాంగ హెూమాలు ఆవాహిత దేవత హెూమాలు, మూల మంత్ర అనుష్టానములు చతుర్వేద పారాయణములు ఘనంగా జరిగాయి. 10 గంటలకు సామూహికంగా అజరిత సహస్రనామ కుంకుమార్చన మహా మంగళహారతి జరిగాయి. అనంతరం బొడ్డు పద్మమ్మ పాపిరెడ్డి దంపతులచే అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం నాలుగు గంటలకు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి జై ప్రవచనం జరిగింది. పరమహంస పరిబ్రాజకులు త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ఆగమనం విష్ణు సహస్రనామ పారాయణం స్వామివారి ఆశీరానుగ్రహ భాషను జరిగాయి. సాయంత్రం 6 గంటలకు ఆ వాహిత దేవత ప్రదోషకాల పూజలు స్వామివారికి ధ్యాన దివాసములు చతుర్వేద స్వస్తి రాజోపచార పూజలు జరిగాయి. రాత్రి భక్త బృందంచే భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రాథోడ్, మాజీ జెడ్పిటిసి కళావతి, మాజీ సర్పంచులు మాణిక్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విట్టలయ్య, లచ్చయ్య, ఎల్ మాణిక్య రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి సిఎం రేవంత్ రెడ్డి

## చిట్యాల గురుకులంలో ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు

## విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## డైట్ మరియు కాస్మొటిక్ చార్జీలు పెంచటం హర్షణీయం

## బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్







**చిట్యాల వెలుతురు నవంబర్ 08:**

సిఎం రేవంత్ రెడ్డి ప్రజల మనిషి అని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ & కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచాల యుగంధర్ అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని చిట్యాల బిసి గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రతి నిత్యం ప్రజా శ్రేయస్సుకై పనిచేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, వివిధ శాఖల ఆధ్వర్యంలోని హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచడం హర్షణీయమన్నారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఈ సందర్బంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గురువయ్య గౌడ్, పేరెంట్స్ కమిటి చైర్మన్ రాజు, బిసి పొలిటికల్ జెఏసి నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ శంకర్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన దేశానికే రోల్ మోడల్ జాజుల లింగంగౌడ్.

## కుల గణనపై టిఆర్ఎస్,బిజెపి పార్టీల వైఖరి ఏమిటి ??

## కెసిఆర్, కిషన్ రెడ్డిలు కులగణనపై ఎందుకు నోరు మెదపడం లేదు

## కులగణనలో సమస్యల నివృత్తి కోసం జిల్లా కేంద్రాల్లో టోల్ ఫ్రీ సెంటర్ లు ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 08:**

కులగణన దేశానికే రోల్ మోడల్ కావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుండి నిర్వహిస్తున్న కులగణన సర్వేను స్వాగతిస్తున్నామని తెలిపారు. కులగణలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఒక కోటి 17 లక్షల పైచిలుకు కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. కులాల వారిగా డేటా లేకపోతే బీసీలకు కోటా దక్కదని తెలిపారు. బీసీ కులగణన జరగకుండా బిజెపి నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసిఆర్,బిజెపి పార్టీ నాయకులు కిషన్ రెడ్డి కులగణన వారి వైఖరి ఏమిటో తెలపడం లేదు.. మీరు నోరు మెదిపి మీ వైఖరి ఏంటో స్పష్టంగా చెప్పండి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా



బిజెపి,టిఆర్ఎస్ పార్టీ నాయకులు కులగణనపై వారి వైఖరిని తెలియజేయాలని కోరారు. లేనిపక్షంలో ఎలక్షన్ సమయంలో ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. నాటి అద్వానీ మండల కమిషన్ కు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. కులగణన బీసీల ఆకాంక్షని,కొంతమంది వ్యక్తులు బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వారు బీసీలపై కుట్రలు మానకపోతే తగిన సమయంలో బుద్ధి చెప్పక తప్పదని అన్నారు. కులగణనకు కాంగ్రెస్ పార్టీ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఎన్యూమారేటర్లు, సూపర్వైజర్ల పైన ఒక నోడల్ ఆఫీసర్ ని నియమించి ముఖ్యమంత్రి, సిఎస్ లాంటి అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమగ్ర సమగ్ర కులగణన సర్వేకు బీసీలు అందరూ సహకరించాలని కోరారు.

# ప్రభుత్వ పాలన తీరు మారడం లేదు

## గురుకులాల్లో పరిస్థితి మరీ అధ్వానం

## - మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 8 ( వెలుతురు) :**

గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా, ప్రభుత్వ తీరు మారడం లేదని.. గురుకుల విద్యార్థుల కష్టాలు తీరడం లేదని అన్నారు. ఇప్పటికీ అదే నిర్లక్ష్యం, అదే అలసత్వం కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజనింగ్ వల్ల మంచిర్యాల గిరిజన గురుకులంలో 12 మంది విద్యార్థినులు ఆసుపత్రి పాలైన ఘటన గడిచి 24 గంటలు కూడా కాకముందే, మరోసారి వాంతులు, కడుపునొప్పితో విద్యార్థులు ఆసుపత్రికి చేరుకున్న పరిస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు సరైన వైద్యం అందించలేని దుర్మార్గ దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గాడి తప్పిన పాలనకు వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. నిర్మల్, వాంకిడి, మంచిర్యాల గురుకులాల్లో ఇప్పటి వరకు మొత్తం 94 మంది ఆసుపత్రుల పాలవ్వగా, ఇంద్రవెల్లి, నిర్మల్ గురుకులాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జ్వరంతో ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వాంకిడి గురుకులానికి చెందిన ముగ్గురు విద్యార్థుల పరిస్థితి ఇంకా అలాగే ఉందని.. అయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని మండిపడ్డారు. మొద్దు నిద్ర వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను పోను బిడ్డో సర్కారు దవాఖానకు అనేది ఏండ్ల నుంచి వస్తున్న కాంగ్రెస్ పాలన మార్క్ అయితే, ఇప్పుడు నేను పోను బిడ్డో గురుకుల పాఠశాలకు అనేది కాంగ్రెస్ సర్కారు నయా మార్క్ గా మారిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆసుపత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, పతనమవుతున్న గురుకులాలపై సమీక్ష నిర్వహించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ లో ఘనంగా ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ప్రత్యేక కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి సీఎం రేవంత్ ఫోటోకి క్షీరాబిషేకం చేసిన మార్కెట్ పాలకవర్గం, రైతులు

## రైతుల పాలిట నవ వైతాళికుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేసి రైతు పక్షపాతి గా నిలిచిన రైతు బాంధవుడు

## ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం తపించే మనిషిగా ప్రజా అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.

## చిలుక మధుసూదన్ రెడ్డి





**రంగారెడ్డి జిల్లా వెలుతురు నవంబర్ 08:**

తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి 55 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అద్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ పాలకవర్గం సభ్యులు రైతులు వర్తకులు కలిసి మార్కెట్ ఆవరణలో ప్రత్యేక కేక్ కట్ చేసి మహిళలకు పండ్లు పంపిణీ చేపట్టడం జరిగింది. అదేవిధంగా మార్కెట్ అభివృద్ధికి దోహదపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాబిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ సిహెచ్ బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం తో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బేగం పేట్ ది ప్లాజా హెూటల్ లో జరిగిన దిశా సమావేశం

## - కార్య క్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఎంపి రాజేందర్



**రాపర్తి భాస్కర్ గౌడ్**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 8:**

బేగంపేట్ ది ప్లాజా హెూటల్లో రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలిసి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ హైదరాబాద్ జిల్లా మరియు హెచ్ఓడీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లా అభివృద్ధి సమన్వయ & పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో GHMC ప్రాంతంలో వివిధ కేంద్ర పథకాలు మరియు ప్రాజెక్టుల పురోగతిని, అలాగే మునుపటి దిశా సమావేశం నుండి సాధించిన పురోగతిని కమిటీ సమీక్షించడం జరిగింది. కేంద్ర పథకాలను పూర్తిస్థాయిలో సకాలంలో అమలు చేయాలని అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఎంపీ ఈటల రాజేందర్ లు కోరారు, కేంద్ర ప్రభుత్వపథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని అధికారులకు వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కనీసం ఒక్కరోజైనా నిర్బంధాలు లేకుండా పాలించండి

## మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 8 ( వెలుతురు) :**

సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కనీసం మీరు పుట్టిన ఈ ఒక్క రోజైనా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు లేకుండా పాలన కొనసాగించాలని కోరుకుంటున్నానని చెప్పారు. సీఎం ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భూపాల్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేసినంత మాత్రాన సీఎం పాదయాత్రకు ప్రజల మద్దతు లభించదని విమర్శించారు. ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ మురికి కూపంగా మారడానికి 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన కారణం కదా అని ప్రశ్నించారు. పాదయాత్ర కాదు, పాప పరిహారయాత్ర చేసినా మీ కాంగ్రెస్ పార్టీ పాపం పోదన్నారు. . పేదల గూడు కూల్చింది ఒక దగ్గర, పాదయాత్ర చేసేది మరొక దగ్గరని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఇండ్లు కూల్చి, నల్లగొండలో పాదయాత్ర చేస్తారా అని నిలదీశారు. దమ్ముంటే.. హైదరాబాద్ నుంచి పాద యాత్ర మొదలు పెట్టాలని సవాల్ విసిరారు. మీ పాదయాత్రకు ప్రజల మద్దతే ఉండి ఉంటే, ఈ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీ 11 నెలల పాలనే కాదు, మీ పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగుతుండడం దురదృష్టకరమంటూ విమర్శించారు. అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## జహీరాబాద్ లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**పాల్గొన్న మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్...**





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 08:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని పట్టణంలోని ఐబి గెస్ట్ హౌస్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం నర్సింహులు, మోడగం పల్లి మండల అధ్యక్షులు మక్సుద్, కోహీర్ మాజీ వైస్ ఎంపీపీ మహమ్మద్ షాకీర్ అలీ, రామలింగారెడ్డి, జహిరాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ మొయిజ్, మహమ్మద్ ఫారూఖ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పేరు మీద పూజలు

**- సుపరిపాలన అందించాలని ఆకాంక్ష**



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 08:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ దత్తక్షేత్రంలో దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైదిక పాఠశాల విద్యార్థులు ముఖ్యమంత్రి గోత్రనామాలపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని గణపతి పూజ, ద్వాదశ జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, దత్తాత్రేయ స్వామి వారికి పాదపూజ మహా మంగళారతులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుపరిపాలన అందించాలని ఆశ్రమం పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వర స్వామి ఆకాంక్షించారు.

## గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ టిజిఐడిసి చైర్మన్ తన్వీర్...



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 08:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం న్యామతాబాద్ గ్రామానికి చెందిన అప్పారావు పాటిల్ జహీరాబాద్ పట్టణంలోని విఆర్ఎల్ ట్రాన్స్పోర్ట్ పక్కన నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ టిజిఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ పాల్గొని అప్పారావు పార్టీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ పటేల్, డాక్టర్ శరణప్ప, తాజా మాజీ సర్పంచులు మల్ రెడ్డి, ఆమీర్, మైపాల్ రాజు, మొహమ్మద్ మోయిన్, నవీద్, గోవర్ధన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు మారయ్య

**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 8:**
మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన జరుపతి శేఖర్ రుక్కమ్మల కుమార్తె అనురాధ వివాహం శుక్రవారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లిలోని హనుమమ్మ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎత్తరి మారయ్య హాజరయ్యారు. కొల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు జరుపతి రాజుతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి బహుమతి అందజేశారు. కార్యక్రమంలో వడ్డెర నాయకులు భాగయ్య, దుర్గయ్య, ప్రసాదు, శేఖర్, ఎల్లయ్య, నాగరాజు, వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు.





# రైతు పక్షాన బిఆర్ఎస్ ధర్నా నేడే

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**నియోజకవర్గ రైతులతో కలిసి మహా ధర్నా**

**హాజరుకానున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**

**రైతులతో కలిసి ధర్నా చేయనున్న ఉమ్మడి జిల్లా తాజా, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**





**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 8:**
ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ రైతులతో కలిసి మండల కేంద్రమైన కొల్చారంలో బి ఆర్ ఎస్ నాయకులు నేడు మహా ధర్నా చేపట్టబోతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుక్రవారం గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులతో కలిసి చేపట్టబోయే మహాధర్నాలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొంటారన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, యువత అధ్యక్షుడు కోనాపురం సంతోష్ రావు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు ముఖ్యంగారి సంతోష్ కుమార్, రవితేజ రెడ్డి, కరెంటు రాజా గౌడ్, నింగోల్ల చెన్నయ్య, ఎండుగుల కృష్ణ, పాంద్ర వెంకటేశం, ఆశన్న గారి కిష్టయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ గేమ్స్ వ్యసనాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడిన 3 దొంగలు అరెస్టు...

**రామ్ మోహన్ రెడ్డి, జహీరాబాద్ డీస్పీ వెల్లడి...**



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 08:**
ఆన్లైన్ గేమ్స్ లకు అలవాటు పడి డబ్బులు సరిపోక తాళాలు వేసిన ఇళ్లలోకి వెళ్లి చోరీలకు పాల్పడుతున్నా 3 దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 12 లక్షల 50 వేల రూపాయల విలువ చేసే 16 తులాల బంగారు నగలను, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని రిమాండు కు తరలించినట్లు జహీరాబాద్ డీస్పీ రామ్



మోహన్ రెడ్డి వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం సీఐ ఎస్. శివ లింగం, ఎస్ ఐ ఎం. కాశీ నాథ్ లతో కలిసి వారు మీడియా సమావేశం నిర్వహించి చోరికి సంబందిన వివరాలు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఉత్తర్వులు ప్రకారము నేను మరియు సీఐ ఎస్. శివలింగం, ఎస్ ఐ లు, జహీరాబాద్ టౌన్ ఎం. కాశీ నాథ్, చిరాగ్ పల్లి రాజేందర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బందిలతో పస్తా పూర్ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనఖీ చేస్తున్న క్రమంలో మోటార్ సైకిల్ పై వస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆపి విచారించగా వారి పేర్లు 1.ముస్తాక్, హాతీ 'బి ' గ్రామం 2.సిరిసిగి మహేష్, హాతీ 'బి ' గ్రామం 3.గాజుల పవన్ రెడ్డి, హాతీ 'బి ' గ్రామం అని తెలిపినారు. వారిని విచారించగా మేము ఆన్లైన్ గేమ్స్ లకు అలవాటుపడి డబ్బులు సరిపోక తాళ్ళలు వేసిన ఇండ్లలో తలుపులు పగులగొట్టి దొంగతనం చేసి దొరికిన బంగారు ఆభరణాలు మరియు వెండి అమ్మి వచ్చిన డబ్బుతో ఆన్లైన్ గేమ్స్ ఆడినామని తెలిపారు. అదేవిదంగా గోడిగార్ పల్లి గ్రామంలో మరియు ఇటీవల జహీరాబాద్ పట్టణములోని వెంకటేశ్వర కాలనిలో తాళ్ళం వేసిన ఇంట్లో మేము ముగ్గురం కలిసి ఇంటి తాళ్ళం, బీరువా తాళ్ళం పగుల గొట్టి బీరువాలోని బంగారు ఆభరణాలు దొంగతనం చేసినరాని ఒప్పుకోన్నారని తెలిపారు. దింతో వారి నుండి 12 లక్షల 50 వేల రూపాయల విలువ చేసే 16 తులాల బంగారు నగలను, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తునట్లు వారు పేర్కొన్నారు. ఈ కేసులు చాకచక్యంగా వ్యవహరించిన జహీరాబాద్ పట్టణ సీఐ శివ లింగం, ఎస్ ఐ కాశీ నాథ్ మరియు హెడ్ కానిస్టేబుల్స్ నర్సింలు ఎం. జైపాల్, పి. నర్సింలు, పోలీస్ కానిస్టేబుల్ మహమ్మద్ అస్లం లను డీస్పీ రాం మోహన్ రెడ్డి ప్రశంసించి నగదు రివార్డుని అందించారు.

# అక్రమంగా ఎండు గంజాయి విక్రయం చేస్తున్న ఓ వ్యక్తి అరెస్టు...

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 08:**
అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ మెదక్ డివిజన్ జి శ్రీనివాస్ రెడ్డి సంగారెడ్డి తెలిపిన ప్రకటనలో తేదీ 07/11/2024 నాడు అక్రమంగా ఎండు గంజాయి విక్రయం చేస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు కె శ్రీనివాసరావు అసిస్టెంట్ సూపరెండెంట్ ఎన్ఫోర్స్మెంట్ మెదక్ డివిజన్ ఆధ్వర్యంలో పస్తాపూర్ చౌరస్తా రోడ్ జహీరాబాద్ దగ్గర గల ఉత్తమ్ ఎన్క్లేవ్ వెంచర్ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ తనిఖీలలో అనుమానాస్పద వ్యక్తి దగ్గర తన ద్విచక్ర వాహనం స్ప్లెండర్ బైక్ నంబర్ AP 23 AF 2722 పై ఎండు గంజాయితో పాటు పట్టుబడ్డారు. ద్విచక్ర వాహనంన్ని తనిఖీ చేయగా 1.345 కేజీల ఎండు గంజాయి లభ్యమైనట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపినారు. అనంతరం సదరు పట్టుబడిన వ్యక్తి వివరాలు షేక్ రహేమత్ అహేమద్ తండ్రి షేక్ అహేమద్ మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన వాడని ప్రస్తుతం జహీరాబాద్ పట్టణంలో నివసిస్తూ బీదర్లో గంజాయి కొని ఇక్కడ అధిక ధరకు అమ్ముతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ జహీరాబాద్. అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ మెదక్ డివిజన్ జి శ్రీనివాస్ రెడ్డి సంగారెడ్డి తెలిపిన ప్రకటనలో తేదీ 07/11/2024 నాడు అక్రమంగా ఎండు గంజాయి విక్రయం చేస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు కె శ్రీనివాసరావు అసిస్టెంట్ సూపరెండెంట్ ఎన్ఫోర్స్మెంట్ మెదక్ డివిజన్ ఆధ్వర్యంలో పస్తాపూర్ చౌరస్తా రోడ్ జహీరాబాద్ దగ్గర గల



ఉత్తమ్ ఎన్క్లేవ్ వెంచర్ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ తనిఖీలలో అనుమానాస్పద వ్యక్తి దగ్గర తన ద్విచక్ర వాహనం స్ప్లెండర్ బైక్ నంబర్ AP 23 AF 2722 పై ఎండు గంజాయితో పాటు పట్టుబడ్డారు. ద్విచక్ర వాహనంన్ని తనిఖీ చేయగా 1.345 కేజీల ఎండు గంజాయి లభ్యమైనట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపినారు. అనంతరం సదరు పట్టుబడిన వ్యక్తి వివరాలు షేక్ రహేమత్ అహేమద్ తండ్రి షేక్ అహేమద్ మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన వాడని ప్రస్తుతం జహీరాబాద్ పట్టణంలో నివసిస్తూ బీదర్లో గంజాయి కొని ఇక్కడ అధిక ధరకు అమ్ముతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ రైడ్లో బి. గాంధీ నాయక్ సిఐ, బి. యాదయ్య ఎస్సై, ఎండి అలీమ్ హెడ్ కానిస్టేబుల్, డి మల్లయ్య కానిస్టేబుల్, అనిల్ కుమార్ కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

# మోకాలికి దెబ్బ తగిలితే..

**బోడి గుండుకు కుట్లు వేసినట్టు గుంపు మేస్త్రీ పాలన**

**నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగం..ఆగం**

**గోల్నాక గొల్లుమంది.. దిలుసుఖ్‌నగర్ ఢీలా పడ్డది**

**ఎక్స్ వేదికగా రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం**

**అమరావతి, నవంబర్ 8 ( వెలుతురు) :**
హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ యాత్రపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు గుంపు మేస్త్రీ పాలన తీరు ఉందని విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ బాధితులు ఉంటే.. నల్లగొండలో మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కూల్చిన ఇండ్లెక్కడ, కాలిన కడుపులెక్కడ, నువ్ తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నాక గొల్లుమంటుందని, దిలుసుఖ్ నగర్ ఢీలా పడిందన్నారు. నీ కుట్రలకు అంబర్ పేట్, అత్తాపూర్ అతలాకుతలం అవుతుంటే.. నీ పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నది ఎక్కడని ప్రశ్నించారు. అయ్యా సంబరాల రాం బాబు.. నీ అన్యాయానికి ఆవేదనలు, ఆవేశాలు, ఆక్రందనలు వినిపిస్తున్నవి, కనిపిస్తున్నవి అక్కడ కాదు.. రా ఇటు వైపు రా ఇక్కడ చెయ్యి నీ పాదాల మీద యాత్ర అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. తేలు మంత్రం రానోడు పాము కాటుకు మంత్రం వేసినట్లు.. పాలన తెల్వని నీకు పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకులు మన్ను పోసినవ్ అంటూ మండిపడ్డారు. "మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు ఉంది గుంపు మేస్త్రీ పాలన తీరు హైదరాబాద్ లో మూసీ బాధితులు ఉంటే-నల్గొండలో మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి అంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు.

**సీఎం రేవంత్‌కు కేటీఆర్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు**

సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని, మీ ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడైనా రావచ్చంటూ ట్వీట్ చేశారు. విచారణకు వచ్చిన సిబ్బందికి చాయ్, ఉస్మానియా బిస్కెట్లు ఇస్తానని తెలిపారు. వారు కోరితే మీ బర్త్‌డే కేక్ కూడా కట్‌చేయిస్తానని చెప్పారు. కాగా, అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ న్యూస్‌పేపర్ రాసుకొచ్చిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ చేసిన ట్వీట్‌ను ఆయన కేటీఆర్ ట్యాగ్ చేశారు. కేటీఆర్ ప్రతిష్టను మసకబార్చేందుకు ఇదంతా చేస్తున్నారని మాకు తెలుసని, జర్నలిజాన్ని జోకగా మార్చవద్దంటూ క్రిశాంక్ అందులో పేర్కొన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో చాయ్ తాగుతూ ఈ వార్తను చదువుతూ ఉంటానని చెప్పారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు...






**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 08:**
జన హృదయ నేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రంజోల్ గ్రామంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో మరియు జహీరాబాద్ పట్టణములోని ఆదర్శనగర్ కాలనీ గెస్ట్ హౌస్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహరెడ్డి, కోహీర్ మండల అధ్యక్షులు రాంలింగారెడ్డి, సిడిసి చైర్మన్ మహమ్మద్ ముబీన్, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సొసైటి చైర్మన్ లు, మాజీ యం.పి.టిసిలు, మాజీ సర్పంచ్ లు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ మరియు యన్. యస్.యూఐ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు పుస్తె మెట్టెలు అందజేత



**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 8:**
మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన జరుపతి శేఖర్ రుక్మమ్మ దంపతుల కుమార్తె వివాహానికి బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరా రెడ్డి పుస్తె, మెట్టెలు అందజేశారు. కాగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాతూరు దయాకర్ గౌడ్ మండల నాయకులతో కలిసి శుక్రవారం పోతంశెట్టిపల్లి లోని హనుమమ్మ గార్డెన్ లో వధువుకు అందజేశారు.

## ఎస్టీయూటీఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఏంఏ మజీద్, అబ్దుల్ సమి...





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 08:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల ఎస్టియుటిఎస్ 2024-25 సంవత్సరానికి సంబంధించి శుక్రవారం నాడు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో ఎవరు కూడా పోటీకి ముందుకు రాకపోవడంతో మండల అధ్యక్షుడిగా మొహమ్మద్ అబ్దుల్ మజీద్, మండల ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ సమి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన మండల ఎస్టీయుటిఎస్ అధ్యక్షుడు మజీద్, అబ్దుల్ సమి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు అంకిత భావంతో సేవ చేస్తామని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్య అంశంగా పని చేసి వారి నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. ఎన్నికైన కమిటీ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. మండల అధ్యక్షులు ఎంఏ మాజిద్, జనరల్ సెక్రెటరీగా అబ్దుల్ సమీ, గౌరవాధ్యక్షులుగా సయ్యద్ హిసామొద్దీన్ ఖాద్రి, ఉపాధ్యక్షులుగా మారూఫ్ అలీ,ఆర్థిక కార్యదర్శిగా యూసుఫ్ హుస్సేన్, జాయింట్ సెక్రెటరీగా లయిక్ అహ్మద్, జిల్లా కౌన్సిలర్ గా షకీల్ అహ్మద్, మిర్జా ఖలీద్ బేగ్, మహమ్మద్ రియాజ్ అహ్మద్ ఖాన్, మహిళా కన్వీనర్ గా మినహాజ్ నాజిమ, జిల్లా మైనారిటీ కన్వీనర్ గా ఏం ఎ జలీల్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా అబ్దుల్ సమద్ ను ఎన్నుకోవడం జరిగింది.

## షేర్ల గొడవపై 13కు విచారణ వాయిదా

**హైదరాబాద్, నవంబర్ 8 ( వెలుతురు) :**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ కుటుంబంలో జరుగుతున్న ఆస్తులు, షేర్ల పంపకం గొడవపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ఈనెల 13కు విచారణను వాయిదా వేసింది. తనకు తెలియకుండా తల్లి, చెల్లి షేర్లు బదిలీ చేసుకున్నారని జగన్ ఎన్‌సీఎల్‌టీలో విజయమ్మ, షర్మిల, జనార్దన్‌రెడ్డిని ప్రతివాదులుగా పేర్కొంటూ జగన్ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఈ పిటిషన్ శుక్రవారం విచారణకు రాగా విజయమ్మ, షర్మిల తరఫు న్యాయవాది కౌంటర్ దాఖలుకు సమయం కోరారు. దీంతో స్పందించిన ఎన్‌సీఎల్‌టీ విచారణను వాయిదా వేసింది. షేర్ల బదిలీ ఫారాలు సమర్పించకుండానే తమ పేరిట మార్చుకున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. అదేవిధంగా జగన్, భారతి, క్లాసిక్ రియాల్టీ పేరిట ఉన్న 51.01 శాతం షేర్లు యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని జగన్ కోరారు.

# జాతీయ రహదారి భూసేకరణ పూర్తి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి , వెలుతురు, నవంబర్-08:**
వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిచేసే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో భూ సేకరణ అంశాల పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వరంగల్ -మంచిర్యాల 136 జి 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పెండింగ్ భూసేకరణ త్వరగా ముగిసేలా చూడాలని అధికారులకు సూచించారు. అవార్డు పాస్ చేసిన భూసేకరణ కేసులను సంబంధిత జాతీయ రహదారి అథారిటీకి అప్పగించాలని, పెండింగ్ లో ఉన్న పెమెంట్స్ యొక్క వివరాలను తెప్పించుకొని త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లను ఆదేశించారు. అనంతరం సింగరేణి సంబంధించి పెండింగ్ ఆర్%డ%ఆర్ సమస్యలపై రివ్యూ నిర్వహించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సింగరేణి భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, సంబంధిత తహసీల్దార్ లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు...



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 8:**
రామగుండం పారిశ్రామిక ప్రాంత 48వ డివిజన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను అంగన్వాడి సెంటర్లో జరుపుకోవడం జరిగినది. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశానుసారంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. పిల్లలకు 50 చేర్లు మరియు ఆడుకోవడానికి ఆట వస్తువులు బాల్స్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామ గుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డివిజన్ కార్పొ రేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్, కార్పొరేటర్ శంకర్ నాయక్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ క్యాస శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బెందే నాగభూషణం గౌడ్, అంగన్వాడి టీచర్లు శారద, కోమల, అనిత, శశిరేఖ, లలిత, నాయకులు సాయికుమార్, యాదగిరి, వెంకటేష్, తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# అయ్యప్ప దేవాలయంలో ఘనంగా గణపతి హెూమం...



**గోదావరిఖని,వెలుతురు,నవంబర్ .8**
కోదండ రామాలయంలోని అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం, అయ్యప్ప గుడిలో మండల పూజా కార్యక్రమంలో భాగంగా ఘనంగా గణపతి పూజ, హెూమం చేయడం జరిగింది. అయ్యప్ప దేవాలయంను పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు అభిషేకాలు రామాలయ,శివాలయ, ఆలయాల పూజారులు శశిధరచార్యులు, చంద్రశేఖర శర్మ, రామకృష్ణ శర్మ లు, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# మంచిర్యాల గురుకులాల్లో విద్యార్థులకు అస్వస్థత

**మంచిర్యాల, నవంబర్ 8 ( వెలుతురు ) :**
వసతుల లేమితో గురుకులాలకు వెళ్లాలంటేనే పిల్లలు జంకుతున్నారు. పలు గురుకులాల్లో విద్యార్థులు హాస్టల్ వదిలి ఇంటిబాట పడుతున్నారు. తాజాగా మంచిర్యాలలోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినికి మరోసారి వాంతులు కాగా, మరో విద్యార్థినికి కడుపు నొప్పితో బాధపడింది. గమనించిన సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందించారు. కాగా, జిల్లా కేంద్రంలోని సాయికుంటలో గల గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 12 మంది విద్యార్థినులు కొద్ది రోజుల క్రితం ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. అయితే చికిత్స పొందుతున్న విద్యార్థులు ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో బాలికల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను

# ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 8:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, శుక్రవారం స్థానిక ప్రధానచౌరస్తాలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, హాజరై కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు దిగ్విజయంగా కొనసాగించడం జరుగుతుందని తద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అందించబోతున్నామని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు ప్రతి ఒక్క పేదవానికి సంక్షేమ పథకం అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలియజేశారు. అదేవిధంగా అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రాంతానికిఅనేక నిధులు కేటాయిస్తూ అభివృద్ధిలోభాగంగా ఈప్రాంతాన్ని సుందరంగా నిర్మించడానికి అహర్నిశలు కష్టపడుతున్న స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్,కి వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి,కి కృతజ్ఞతలుచేశారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు,సహకారంతో ఈ ప్రాంతానికి పవర్ ప్లాంట్,మంజూరుతో పాటురుడాను ఏర్పాటుచేయడం జరిగిందిఅభివృద్ధి అంటే ఈప్రాంతంలో



ఉపాధికల్పించడం ప్రభుత్వ ప్రాజెక్టులను తీసుకురావడం ఆర్థికంగా ఈ ప్రాంతం బలోపేతం కావాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దిటి బాలరాజు,పాత పెల్లి ఎల్లయ్య,ముస్తఫా, బొమ్మక రాజేష్, కొప్పులశంకర్,గట్ల రమేష్,దూళికట్ట సతీష్,ఫజల్,ఆడేపు రవి,గుండేటి శంకర్, అల్లిశంకర్,కుడిదల శివ,విజయ్, ముల్లంగులరమేష్, వెంకటరమణ,గుమ్మడి రవి,అబిద్,సన్నీ, శాంతి,శారదా,అనిల్, రాజు,తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సేవ చేస్తే భగవంతుని చేసినట్లు

## అన్నదాన ప్రభువు అయ్యప్పస్వామి

## కౌటంబాబు,సేవలు అభినందనీయం

### రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్,



**గోదావరిఖని,వెలుతురు, నవంబర్ 8:**
అన్నదాన ప్రభువు అయ్యప్పస్వామి, వారు పేదవారికి అకలి అలమటిస్తున్న వారికి అన్నంపెడితే వారికి సేవచేస్తే ఆభగవంతుడికి చేసినట్లేనని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్,అన్నారు. శ్రీధర్మశాస్త, నిత్యాన్నదాన వేదిక, వ్యవసాపకులు, కౌటంబాబు, ఆధ్వర్యంలో శు క్రవారం, గోదావరిఖని ప్రధాన చౌరస్త పోచమ్మ గుడి వద్ద ఎర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సేవ చేయడం ప్రతి ఒక్కరు తమవిధిగా భావించాలన్నారు. గత 18 సంవత్సరాలగా ధర్మశాస్త్రశాస్తఅన్న దానవేదిక నిర్వహిస్తున్న కౌటం బాబు, అభినందనీయులన్నారు. రామగుండం నియోజకవర్గం లో విజయమ్మ పౌండేషన్ ద్వారాపెదలకు గత 5 కాలంలోతమవంతుగా సేవ కార్యక్రమాలు నిర్వహించని చెప్పారు. ఈరోజు అన్నవితరణ, చేసిన సాగరిక,తిరుపతి, రాణి, దంపతులను కోరుకంటి చందర్, సన్మానించారు. ఈ కార్యక్రమం లో శ్రీధర్మశాస్త నిత్యాన్నాదాన వేదిక బాధ్యులు కౌటంబాబు, చల్లారవీందర్ రెడ్డి,సురేష్ రాకేశ్, రఘుసింగ్, కార్పోరేటర్లు పెంట రాజేష్, బాదె అంజలి, గాధం విజయ నాయకులు జె.వి రాజు పర్లపల్లి రవి అచ్చేవేణు, నారాయణదాసు మారుతి,సట్టు శ్రీనివాస్, బోబ్బలి సతీశ్, వెంకన్న,కిరన్, జీసతీష్ మేకల అబ్బాస్, ఇరుగురాల్ల శ్రావన్, గుంపులలక్ష్మి స్వప్న, పాల్గొన్నారు

## మల్యాపూర్ శివారు సర్వేనెంబర్98లో గల

# ప్రభుత్వ భూమిని పరిరక్షించండి..

### కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి,,

### రామగుండంఎమ్మార్వో,కి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య



**గోదావరిఖని, వెలుతురు,నవంబర్ 8:**
రామగుండం మండలంమల్యాపూర్ శివారు. సర్వేనెంబర్ 98లోగల ప్రభుత్వ భూమికిఎలాంటి హద్దులు లేకపోవడం వల్లభూమిఅన్యా క్రాంత మవుతుందని వెంటనే సర్వేనెంబర్ 98లోగల17ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించిహద్దులు ఏర్పాటుచేసిప్రభుత్వ భూమిఅన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం న రామగుండం మండల రెవెన్యూ అధికారి కుమారస్వామి,కి అఖిల భారత యువజన సమాఖ్య, ఏఐవైఎఫ్,పక్షాన వినతిపత్రంఇవ్వడం జరిగింది. ఈ సంద ర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లా డుతూ "రామగుండం మండలం మల్యాపూర్ శివారుసర్వేనెంబర్ 98లో ధరణి రికార్డుల ప్రకారం17 ఎకరాల ప్రభుత్వభూమి ఉందని అందు లోనే ప్రభుత్వ ఆసుపత్రి, అగ్నిమాపక కార్యాలయం,తో పాటుకొంత ఖాళీస్థలం ఉందనిదానికి ఎలాంటి కాంపౌండ్ వాల్ హద్దులు లేకపోవడం మూలంగా కొంత భూమిఅన్యాక్రాంత మవుతుందని భూకబ్జాదారులు అత్యంత విలువైన ఆ భూమిపై కన్నేసి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.రామగుండం మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఆ ఖాళీ స్థలంలో పారామెడికల్ కళాశాల కానీ నర్సింగ్ కళాశాల కానీ ఏర్పాటు చేయడం ద్వారా ఆ ప్రభుత్వ భూమి సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. కోట్లరూపాయలు విలువచేసేఆభూమి అన్యాక్రాంతం కాకముందే రెవెన్యూ అధికారులు అప్రమత్తమై వెంటనే ఆ భూమిని కొలిచి ఇప్పటికే జరిగిన నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 98 లో గలప్రభుత్వ భూమి కబ్జాచేసిన కబ్జాదారులపైచట్ట ప్రకారంచర్యలు తీసుకోవాలనిలేని పక్షంలోఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి పరిరక్షణకోసం ప్రత్యక్షపోరాటం చేయవలసివస్తుందని ఈ సందర్భంగాగుర్తు చేశారు. వినతిపత్రం అందజేసినవారిలో ఏఐవైఎఫ్,జిల్లా నాయకులు ,రానవేణి సుధీర్ కుమార్, సాదులశివకుమార్, లు ఉన్నారు

## అభివృద్ధి పేరుతో నష్టపోయిన చిరు వ్యాపారులకు

# ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలి

### బిఆర్ఎస్, నాయకులు,



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్, 8:**
అభివృద్ధికి ఆటంకం కాదని,అభివృద్ధి పేరుతో నష్టపోయిన చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలనే కోరడం జరుగుతుందని బి ఆర్ ఎస్, నాయకులు మారుతి, అచ్చ వేణు తెలిపారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శు క్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రామగుండం మాజీ ఎమ్మెల్యేను విమర్శిస్తే హీరోలు అయిపోదామని రుడా చైర్మన్ అవుదామని ఆశతో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని అన్నారు. అభివృద్ధి మూలంగా నష్టపోయిన ఎన్టీపీసీ బాధితులకు, గాంధీ మార్కెట్ బాధితులకు ఎక్కడ పునరావాసం కల్పించారని ప్రశ్నించారు.ఒక్క ఆరుగురికిమాత్రమే చౌరస్తానడిబొడ్డున పునరావాసంకల్పిస్తే సరిపోతుందాఅంటూ కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు.ప్రజల కోసంపోరాడుతుంటే సిరిఫంక్షన్,హాల్ విషయాన్ని బయటకు తీసుకువస్తూ కాంగ్రెస్ నాయకులుకూల్చివేతలవిషయాన్నిదాచాలని చూస్తున్నారని ఆరోపించారు. కూల్చివేతలు చేపట్టినప్పుడు నష్టపోయిన వ్యాపారులకు, ప్రజలకుమరోచోట పునరావాసం కల్పించాలనికోరుతూ మున్సిపల్,కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడానికి వెళితే దాన్ని కూడా తప్పుగా చూపడం బాధాకరమని అన్నారు. రామగుండంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలంతా గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారనితెలిపారు. కాంగ్రెస్,నాయకులు మాటిమాటికీ చెబుతున్న పూర్వవైభవం అంటే ప్రజలకు అర్థం కావడంలేదని, పూర్వవైభవం అంటే ఇంతకు ముందు ఉన్న పూరి గుడిసెలను తీసుకువస్తారాఅని, బి ఆర్ ఎస్,నాయకులు ప్రశ్నించారు. ఈ విలేఖరుల సమావేశంలో బి.ఆర్.ఎస్, నాయకులు మెతుకుదేవరాజు, జక్కులతిరుపతి, అచ్చవేణు, గాదంవిజయ, గుంపుల లక్ష్మి, మేడిసదా నందం, బొబ్బిలిసతీష్, తోకలరమేష్, సట్టు శ్రీనివాస్, ఇరుగురాళ్ళశ్రావణ్, రామరాజు, నీరటి శ్రీనివాస్, దాసరి బాలరాజు,బుర్ర వెంకటేష్, ఎన్.కిరణ్ జీ, కోడిరామకృష్ణ, గుడికందుల సతీష్, కర్రిఓదెలు, ఆవునూరి వెంకటేష్, హరికృష్ణ, రాములు, పాల్గొన్నారు.

# పేషీట్ నుండి మొత్తం రూ.500/- అనధికారిక రికవరీని ఉపసంహరించు కోవాలని సిఐటియు విజ్ఞప్తి



**గోదావరిఖని, వెలుతురు,నవంబర్ 8:**
ఆర్ జి వన్, లో 1840 కోడ్,ఆలయ నిధి,కింద పేషీట్ నుండి యూనియన్ సభ్యత్వంయొక్క అనధికారిక రికవరీకి సంబంధించి మేనేజ్‌మెంట్ నిర్ణయాన్నితీవ్రంగా ఖండిస్తున్నాము. కార్మిక సంఘాల ద్వారామొత్తాలను అధీకృతరికవరీ చేయడంఅనేది వేతనాల చెల్లింపు చట్టం 1936, ప్రత్యేకంగా సెక్షన్7(2)(కేకే) ద్వారా నిర్వహించ బడుతుందని పునరుద్ఘాటించాలి. ఈ విభాగం ఉద్యోగి యొక్క వ్రాతపూర్వక అధికారంతో ట్రేడ్ యూనియన్ సభ్యత్వ రుసుములకు తగ్గింపులను అనుమతిస్తుంది. సరైన అనుమతి లేకుండా,1840 కోడ్ కింద అక్టోబర్ 2024 పేషీట్ నుండి మేనేజ్‌మెంట్ అనధికారికంగా రూ.500/- మొత్తాలను రికవరీచేసినట్లు మాకు తెలిసింది.కార్మికుల విశ్వాసాన్నిసన్నగిల్లేలా చేసినపారదర్శకత, కమ్యూనికేషన్ లోపానికి సంబంధించి కార్మికులఆందోళనలపై తక్షణమేదృష్టి పెట్టాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు, నాయకులు డిమాండ్ చేశారు. పైన పేర్కొన్న వాటిపై మేనేజ్‌మెంట్ నిర్ణయం యొక్క అన్యాయమైన కార్మిక పద్ధతులను మేము తీవ్రంగా ఖండించారు. పేషీట్ నుండి మొత్తాలను అనధికార రికవరీని ఉపసంహరించుకోవడానికి పై సమస్యపై సత్వర ప్రతిస్పందన పరిష్కారాన్ని మేము ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తోట నరహరిరావు, అర్జీ1, బ్రాంచి అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షులు అసరి మహేష్,నంది నారాయణ,జనార్దన్ రెడ్డి,జంగపల్లి మల్లేష్, తోట భార్గవరావు, పాల్గొన్నరు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రవికుమార్,



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 8:**
రామగుండంకాంగ్రెస్ పార్టీ బ్లాక్1అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాదరబోయిన రవికుమార్, ఆధ్వర్యంలో ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక విట్టల్ నగర్ లోని అమ్మ పరివార్ అనాథఆశ్రమంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్,ఆదేశానుసారం రామగుండం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ 1 అధ్యక్షులుసీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాదరబోయిన రవికుమార్,ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అభివృద్ధి ప్రధాత బడుగు బలహీన వర్గాలఆశజ్యోతి పేదల పెన్నిధి, ఎనుములరేవంత్,రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అమ్మ పరివార్ ఆశ్రమంలోచిన్న పిల్లలమధ్య జన్మదిన సందర్భంగ కేక్ కటింగ్ చేసిపిల్లలకిపండ్లు బిస్కేట్స్,పంపిని చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయినారవికుమార్,సుతారిలక్ష్మన్, బాబు,, జి,సతీష్ గౌడ్,వెంకటరమణ, కారంవినయ్, శంకర్, మీసాలసతీష్, కంకణాలరాజు, చారి, నారాయణ, హకీం, వెంకటేష్, ప్రసాద్, రామ్, చెంద్రాన్, మేడీ శ్రీను, పాల్గొన్నారు.

# టెట్ పరీక్ష ఫీజు పెంపు విషయంలోప్రభుత్వం పునరాలోచన చేయాలి..

## బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్..



**కరీంనగర్ వెలుతురు నవంబర్ 08:**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంవిడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ సందర్భంగా పరీక్షా ఫీజు రుసుం ను భారీగా పెంచిందని, ఇది సమంజసం కాదని, పరీక్షా ఫీజు విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా టెట్ పరీక్ష షెడ్యూల్ కోసం అభ్యర్థులు నిరీక్షిస్తున్నారని, ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన పరీక్ష ఫీజులను పెంచి అభ్యర్థులను ఇబ్బంది గురి చేయడం భావ్యం కాదన్నారు. లక్షలాదిమంది నిరుపేద అభ్యర్థులు పెంచిన పరీక్ష రుసుమును చెల్లించలేని స్థితి ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరీక్షా ఫీజు విషయంలో పునరాలోచన చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## కనీసం ఒక్కరోజైనా నిర్బంధాలు లేకుండా పాలించండి
### మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబర్ 8 ( వెలుతురు) :**
సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కనీసం మీరు పుట్టిన ఈ ఒక్క రోజైనా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు లేకుండా పాలన కొనసాగించాలని కోరుకుంటున్నానని చెప్పారు. సీఎం ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భూపాల్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేసినంత మాత్రాన సీఎం పాదయాత్రకు ప్రజల మద్దతు లభించదని విమర్శించారు. ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ మురికి కూపంగా మారడానికి 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన కారణం కదా అని ప్రశ్నించారు. పాదయాత్ర కాదు, పాప పరిహారయాత్ర చేసినా మీ కాంగ్రెస్ పార్టీ పాపం పోదన్నారు. . పేదల గూడు కూల్చింది ఒక దగ్గర, పాదయాత్ర చేసేది మరొక దగ్గరని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఇండ్లు కూల్చి, నల్లగొండలో పాదయాత్ర చేస్తారా అని నిలదీశారు. దమ్ముంటే.. హైదరాబాద్ నుంచి పాద యాత్ర మొదలు పెట్టాలని సవాల్ విసిరారు. మీ పాదయాత్రకు ప్రజల మద్దతే ఉండి ఉంటే, ఈ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీ 11 నెలల పాలనే కాదు, మీ పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగుతుండడం దురదృష్టకరమంటూ విమర్శించారు. అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**భువనగిరి, నవంబర్ 8 ( వెలుతురు) :**
ముఖ్యమంత్రిని అడ్డుకుంటారనే అనుమానంతో బీబీనగర్, వలిగొండ, యాదగిరిగుట్ట, ఆలేరు, చిట్యాల మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని ఆలేరులో హౌస్ అరెస్టు చేశారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అదుపులోకి తీసుకున్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. వలిగొండ, సంగెంలో వందలాది మంది పోలీసులను మోహరించారు. కాగా, పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ ఖండించింది. నాయకులు, కార్యకర్తలను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గాన్ని వదిలి, హెలికాప్టర్‌లో పాదయాత్రకు సిద్ధమయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామం నుంచి పాదయాత్రగా బయలుదేరి భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శించే విధంగా రూట్‌మ్యాప్‌ను రూపొందించారు. పాదయాత్ర మార్గమధ్యంలో ఆయనకు ఎవరెవరు వంగి దండాలు పెట్టాలి, మెడలో ఎవరు దండలు వేయాలి, హారతులు ఎవరు పట్టాలి, పార్టీ కార్యకర్తల గుంపులు ఎక్కడెక్కడ నిలబడి జై కొట్టాలి.. అనే అంశాలపై ముందస్తుగానే పకడ్బందీ ప్లాన్ చేశారు. ఎంపిక చేసిన రైతులు మాత్రమే ముఖ్యమంత్రితో మాట్లాడేందుకు వీలుగా సమావేశ స్థలాన్ని సిద్ధంచేసి పెట్టినట్టు తెలసింది. రైతు సమావేశంలో సీఎంను ఏఏ ప్రశ్నలు అడగాలనే దాని మీద ఓ ఎంపీ సమక్షంలో ఇప్పటికే వారికి శిక్షణ ఇచ్చినట్టు తెలుస్తున్నది. పతిపక్షాల ఆరోపణలు తిప్పికొట్టడానికి మూసీ పరీవాహక ప్రాంతం వెంట పాదయాత్ర చేస్తానని తొలుత సీఎం రెవంత్‌రెడ్డి ప్రకటించారు.

**పాదయాత్ర కుదింపు**

సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం తన పుట్టినరోజును పురస్కరించుకొని అదేరోజున మూసీ ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తానని తొలుత ప్రకటించారు. సంగెం గ్రామం నుంచి మూసీ పరీవాహక ప్రాంతంలో పాదయాత్ర చేస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అయితే మూడు రోజులు చేస్తానన్న పాదయాత్ర.. ప్రజా వ్యతిరేకత కారణంగా ఒక్కరోజుకే కుదించి మొక్కుబడిగా చేపడుతున్నట్టు అర్థమవుతున్నది. ఈ మేరకు శుక్రవారం ఉదయం సంగెం నుంచి మూసీ నది కుడి ఒడ్డు నుంచి యాత్ర ప్రారంభమై, భీమలింగం వరకు దాదాపు 2.5 కిలోమీటర్ల వరకే పాదయాత్ర కొనసాగుతుందని, అక్కడి నుంచి తిరిగి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి నాగిరెడ్డిపల్లి రోడ్డు వరకు యాత్ర కొనసాగిస్తారని నిర్వాహకులు ప్రకటించారు.

## కేఏపాల్ పిటిషన్ డిస్మిస్

**అమరావతి, నవంబర్ 8 ( వెలుతురు) :**
తిరుమలను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. కేఏ పాల్ వేసిన పిటిషన్‌పై శుక్రవారం ఉదయం విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. తిరుమలను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని కేఏ పాల్ ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తిరుమల దేవాలయాల నిర్వహణ పాలకమండలి చేతిలో కాకుండా పూజారుల చేతుల్లో ఉంచాలని ఆ పిటిషన్‌లో కేఏ పాల్ కోరారు. కేవలం 744 మంది కేథలిక్‌లు ఉన్న వాటికణ్ సిటీని ప్రత్యేక ప్రాంతంగా గుర్తించారని.. అలాగే లక్షలాది మంది భక్తులకు ప్రాధాన్యత ఉన్న తిరుపతి కూడా అదేవిధంగా ప్రత్యేక ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తిరుమల దేవాలయానికి వచ్చే వేల కోట్ల ఆదాయం దుర్వినియోగం అవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ, సీబీఐ, డీజీపీలను కేఏ పాల్ ప్రతివాదులుగా చేరుస్తూ పిటిషన్ దాఖలు చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బహిరంగ లేఖ..!

**ఆటో డ్రైవర్ల అష్ట కష్టాలపై...!**

**వారికి న్యాయం చేసే మార్గాలను తెలుపుతూ...!**

**డీజిల్ భారం నుండి పూర్తిగా లాభం వైపు...!**

**కుటుంబం గడవని పరిస్థితి నుండి సుభిక్షమైన కుటుంబం జీవితం వైపు...!**

**ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం**

**నేను తెలిపే సలహాలు సూచనలు పాటించగలరని నమ్మకంతో....!**

**ఆటో డ్రైవర్ల కుటుంబాలు వీధిన పడకుండా ఉండే వెసులు బాటుకై...!**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్, 08,2024:**
గౌరవ నీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అనే మీరు ప్రమాణం చేసి నిండు పది నెలలు పూర్తి అయినది. మన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి మెజారిటీతో గెలిచేందుకు మరియు ప్రజాపాలన చేసేందుకు కంకణ బద్దులమై మన కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేసినట్టుగానే ప్రతి ఆటో డ్రైవర్ వారి ఆటోలో ఎక్కిన ప్రతి ప్యాసింజర్ ను కాంగ్రెస్ కే ఓటు వెయ్యాలని అరాచకం వైపు నుండి సుభీక్షం వైపు పాలన సాగాలంటే ఖచ్చితంగా రేవంత్ రెడ్డి సరియైనోడు అని అనేక మందికి చెప్పటంతో ధన ప్రభావం కంటే నోటిమాటకు ఉన్న శక్తి ఎక్కువైందని నిరూపించేలా మన ప్రభుత్వం గెలుపులో ఆటో డ్రైవర్ల పాత్ర వర్ణనాతీతం.
అదేవిధంగా మన పార్టీలోనే ఎందరో మీకు వెన్నుపోటు పొడుస్తున్నప్పటికీ ఆటో డ్రైవర్ల కడుపు కాలుతున్నా, వారి పిల్లల భవిష్యత్ అంధకారం వైపు వెళుతున్న వారు ముఖ్యమంత్రి గా మీరున్నారు అన్న బలమైన నమ్మకంతో వారి కష్టాలకు త్వరలోనే మీరు తీసుకునే నిర్ణయం సరియైన మార్గం చూపుతుందని బలమైన విశ్వాసంతో ఉన్నారు. కావున ఆకలి విలువ కష్టం విలువ తెలిసిన వ్యక్తిత్వం నుండి నేడు ముఖ్యమంత్రిగా ఏదిగారు కావున అన్ని పరిస్థితులపై మీకున్న అనుభవం దృష్టిలో ఆటో కార్మికులతో ఆ కుటుంబాలతో నాకున్న అనుబంధంతో ఒక కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా రాస్తున్న బహిరంగ లేఖ.
ఆటో నడిపే వారికి
1) ఎదురఅవుతున్న అత్యంత ఇబ్బంది కర ప్రామాణికాలలో డిజిల్, పెట్రోల్, ల ధరలు వీటి వల్ల వారు సంపాదించిన కష్టంలో సింహాభాగం డీజిల్, పెట్రోల్ లకే సరిపోతుంది.
2) ఆటోల కొనుగోలులో రోడ్డు లైఫ్ టాక్స్ పేరుతో వాహనం ఖరీదును బట్టి పెద్ద ఎత్తున ప్రభుత్వం వసూలు చేస్తుంది. కావున లైఫ్ టాక్స్ అనేది చాలావరకు తగ్గించాలి.
3) ప్రయివేటు ఫైనాన్స్ ల ఆగడాలు మాటల్లో చెప్పలేని వర్ణానాతీతంగా ఉంటాయి. కావున ఏవిధమైన షూరిటీ లేకుండా ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోనే లోను సౌకర్యం కల్పించాలి.
4) ఒకవేళ ప్రయివేటు లోన్లు తీసుకున్న వారికి చెక్ బౌన్స్ చార్జీలు అమంతం వసూలు చేయకుండా నిలువరించాలి.
5) అదేవిధంగా ఛార్జింగ్ వాహనాలను సబ్సిడీలో ఇప్పించేలా వారికి సహకారం చేస్తే ఆటో చార్జీలు కూడా పూర్తి స్థాయిలో నియంత్రణలోకి రావటం జరుగుతుంది. ఎందుకంటే ప్రస్తుతం డిజిటల్ వాహనాల పరంపర ఇతర రాష్ట్రలలో చాలా వేగవంతంగా దూసుకుపోతుంది.
6) ఇతర రాష్ట్రలలో పది కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసినా కేవలం పది రూపాయలు మాత్రమే ఆటో చార్జీలు ఉన్నాయి. ఎందుకంటే డిజిల్, పెట్రోల్ భారం పూర్తి స్థాయిలో తక్కువగా ఉండటం వల్ల ఇది వారికి బాగా కలిసి వచ్చే అంశంగా ఉంది కావున.
7)ఇక ఆటో జీవనధారంగా ఉన్న డ్రైవర్లు వచ్చిరాని ఆదాయంతో బ్రతుకుభారంగా ఉన్నారు కావున వీరందరికి బ్యాడ్జి ఆధారంగా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వగలిగితే వారి జన్మకు అంతకు మించినది లేదు అనే భావనతో మెజారిటీ డ్రైవర్లకు నీడ పొందేఅవకాశం ఉంటుంది.
8) ప్రతి ఆటోడ్రైవర్ కు ప్రభుత్వ లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా ఖచ్చితంగా వారికీ త్వరగా లబ్ది చేకూరితే వారి కుటుంబం రోడ్డుపాలు అవ్వకుండా ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది.
9)కావున పై అంశాల ఆధారంగా ప్రతి ఒక్కటీ మన ప్రభుత్వంకు సాధ్యం అయ్యే అంశం కావున సానుకూల నిర్ణయంతో ఆటో డ్రైవర్లకు అతిత్వరలో తీపి కబురు అందించాలని నేడు మీ జన్మదినం సందర్భంగా ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా రాష్ట్ర ఆటో డ్రైవర్ల మరియు కార్మికుల తరుపున కోరుతున్నాను.




మీ
శ్రేయోభిలాషి,
**డాక్టర్ మురహరి బుద్దారం,**
ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు.
తెలంగాణ రాష్ట్రము.
9441739988.

# వైసీపీ సైలెంట్ ప్లానింగ్..



**విశాఖపట్టణం, నవంబర్ 8 ( వెలుతురు) :**
మొన్నటి వరకు సైలెంట్ గా ఉన్న వైసీపీ నేతలు ఒక్కొక్కరుగా నేడు కూటమిపై విమర్శల జోరు సాగిస్తున్నారు. ఎన్నికల ఫలితాల షాక్ నుండి ఇప్పుడిప్పుడే వైసీపీ నేతలు కోలుకుంటున్నారని చెప్పవచ్చు. కేవలం 11 సీట్లకే వైసీపీ పరిమితం కాగా, మాజీ సీఎం జగన్ ఇటీవల నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ పాలన కాలంలో అంతా తానై ముందుండి నడిపించిన సజ్జల రామకృష్ణారెడ్డి కొద్దిరోజులు సైలెంట్ అయ్యారు. ఇటీవల టీడీపీ కార్యాలయంపై దాడికి సంబంధించి పోలీసుల విచారణకు సజ్జల హాజరయ్యారు.అప్పుడు కనిపించిన సజ్జల, తాజాగా కూటమి ప్రభుత్వం లక్ష్యంగా విమర్శల స్పీడ్ పెంచారని చెప్పవచ్చు. ఆదివారం తిరుపతిలో జరిగిన వైసీపీ కార్యక్రమంలో పాల్గొన్న సజ్జల మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కనిపించడం లేదని, వాటి బదులుగా నిత్యం ఏదో ఒక అరాచక ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కక్షపూరిత రాజకీయాలకు ఊతమిచ్చే విధంగా వైసీపీ నేతలపై ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతుందన్నారు. ఇసుక, మద్యం మాఫియాలకు అడ్డు లేకుండా పోయిందని, ఎవరికి తోచినంత వారు దోచుకుంటున్నారని విమర్శించారు.ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అంటూ ఊదరగొట్టిన కూటమి నేతలు, ప్రస్తుతం సైలెంట్ అయ్యారన్నారు. ఒకటో, రెండో పథకాలు అమలు చేసి తాము హామీలను నెరవేర్చాం అంటూ కూటమి నేతలు జోరుగా ప్రచారం సాగిస్తున్నారన్నారు. కేవలం 5 నెలల్లో ప్రభుత్వం రూ.53 వేల కోట్ల అప్పు చేసిందని, కానీ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదన్నారు. త్వరలోనే ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, పార్టీ కార్యకర్తలు అందుకు సిద్దంగా ఉండాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధిస్తుందని సజ్జల అన్నారు.మాజీ మంత్రి పేర్ని నాని మాత్రం ఈసారి కూటమిపై ఘాటుగా కామెంట్స్ చేసి, విరుచుకుపడ్డారనే చెప్పవచ్చు. ముగ్గురు కాదు ముప్పై మంది వచ్చినా వైసీపీకి వచ్చే నష్టం లేదని, తమ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా పార్టీ కోసం శ్రమించి, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయాన్ని అందిస్తారన్నారు. ఎప్పుడూ ప్రధాని మోదీ లక్ష్యంగా విమర్శలు చేయని నాని ఈసారి మోదీ కూడా చంద్రబాబు, పవన్ లతో కలిసి ప్రజలను మోసం చేశారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, చాలా వరకు నేతలు, అధికారులు ఓవర్ యాక్షన్ చేస్తున్నారని, అటువంటి వారిని తమ పార్టీ అధికారంలోకి వస్తే, వదిలిపెట్టేది లేదని ఓ రేంజ్ లో నాని హెచ్చరించారు. అధికారంలో ఉన్నాం.. వైసీపీని అణచివేద్దాం అనుకుంటూ కూటమి నేతలు అడుగులు వేస్తున్నారని, అణచివేస్తే తలొగ్గే పార్టీ తమది కాదన్నారు.అలాగే చిత్తూరు సభలో వైసీపీ ఎంపీ విజయసాయి మాట్లాడుతూ.. జమిలీ ఎన్నికల గురించి జోస్యం చెప్పారు. 2027 చివరిలో ఎన్నికలు రాబోతున్నాయని, ఎన్నికల కోసం ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చిత్తూరులోని 14 నియోజకవర్గాల గెలుపు బాధ్యత భూమన కరుణాకర్ రెడ్డికే అప్పగిస్తున్నట్లు, కార్యకర్తలను ప్రాణంగా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక నేతలదే అంటూ విజయసాయి సూచించారు.ఇలా జమిలీ ఎన్నికల వార్తల నేపథ్యంలో వైసీపీ స్పీడ్ పెంచి అన్ని జిల్లాల క్యాడర్ ను బలోపేతం చేస్తుండగా, కూటమి మాత్రం పరిపాలనపై పూర్తి దృష్టి సారించి ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేర్చే పనిలో నిమగ్నమైంది. ఇప్పటికే దీపావళి కానుక కింద ఉచితంగా మూడు సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా, త్వరలోనే మహిళలకు ఫ్రీ బస్ స్కీమ్ కూడా అమలులోకి తెచ్చే కార్యాచరణలో ప్రభుత్వం నిమగ్నమైనట్లు సమాచారం.


# అచ్చెన్నాయుడి కొడుకు పొలిటికల్ ఎంట్రీ...



**శ్రీకాకుళం, నవంబర్ 8 ( వెలుతురు) :**
తెలుగుదేశం పార్టీలో పరిస్థితులు క్రమంగా సీనియర్ నేతలకు అర్థమవుతున్నాయి. ఒకవైపు జరుగుతున్న పరిణామాలతో ముందు జాగ్రత్తలు పడుతున్నారు. ఇప్పటికే అనేక మంది సీనియర్లు పార్టీ లో ఫేడ్ అవుట్ అయ్యారు. కేబినెట్ కూర్పులోనే ఈ విషయం స్పష్టమయింది. ఎందుకంటే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నప్పటికీ.. చినబాబు నారా లోకేష్ నిర్ణయాలే అమలవుతున్నట్లు స్పష్టమైన సంకేతాలు వెలువడుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ల పంపిణీ దగ్గర నుంచి మంత్రి వర్గం విస్తరణ, నామినేటెడ్ పోస్టులు ఏది చూసినా లోకేష్ ముద్ర కనిపిస్తుంది. సీనియర్లు నిర్ధాక్షిణ్యంగా పక్కన పెట్టేందుకు ఏ మాత్రం వెనకాడటం లేదు. కుటుంబ నేపథ్యం, పార్టీలో వారికున్న ట్రాక్ రికార్డును కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదు. సీనియర్ నేతలు అనే ముద్రతో పంపించి వేస్తున్నారు. కొందరు వారంతట వారే స్వచ్ఛందంగా తప్పుకుంటుండగా, మరికొందరు నేతలు మాత్రం ఇంకొంత కాలం వెయిట్ చేద్దామని ఆలోచనలో ఉన్నారు. మరికొందరు మాత్రం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా తాము రాజకీయాల్లో నుంచి స్వచ్ఛందంగా తప్పుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటకే కేఈ కృష్ణమూర్తి పూర్తిగా రాజకీయాల నుంచి తప్పుకుని ఆయన తన వారసుడైన శ్యాంబాబుకు బాధ్యతలను అప్పగించారు. ?ఇప్పుడు అదే బాటలో ఉత్తరాంధ్రలో సీనియర్ నేత అచ్చెన్నాయుడు కూడా అదే పనిలో ఉన్నారని అర్థమవుతుంది. ఆయనకూడా పార్టీలో జరుగుతున్న పరిణామ క్రమాలు అర్థమవుతున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి తనకు టిక్కెట్ దొరకకపోయినా ఆశ్చర్యం లేనంతగా పరిస్థితులు మారిపోయాయి. నవ నాయకత్వం ప్రతి నియోజకవర్గంలో తయారవుతుంది. వారిని ప్రోత్సహించడానికి, వారికి సీట్లు, మంత్రివర్గంలో స్థానం కల్పించేందుకే సైకిల్ పార్టీ సిద్ధమవుతున్నట్లు స్పష్టంగా కనపడుతుంది. ఈనేపథ్యంలో అచ్చెన్నాయుడు కూడా తన వారసుడిని రంగంలోకి దించుతున్నారు. ముందుగా రాజకీయాల్లో కాకుండా పార్టీ అధినేత చంద్రబాబుకు పరిచయ కార్యక్రమంతో ఆయన తన వారసుడిని రాజకీయంగా అందలం ఎక్కించేందుకు సిద్ధపడినట్లే కనిపిస్తుంది. దీంతో అచ్చెన్నాయుడు కూడా వచ్చే ఎన్నికల నాటికి ఎన్నికల బరి నుంచి తప్పుకునేందుకు సిద్ధమవుతున్నారన్న సిగ్నల్స్ ఒకరకంగా నియోజకవర్గ ప్రజలకు, మరొక వైపు అధినాయకత్వానికి ఇచ్చినట్లయింది.?ఇటీవల అచ్చెన్నాయుడు తన కుమారుడు కృష్ణమోహన్ ను చంద్రబాబుకు పరిచయం చేశారు. శ్రీకాకుళంజిల్లాలో రాజకీయంగా బలమైన కుటుంబం కింజారపు కుటుంబం. ఆ కటుంబం నుంచి ఇప్పటికే యువనేత రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఆయనను రాష్ట్ర రాజకీయాల్లోకి తీసుకు రావాలన్నది చంద్రబాబు, లోకేష్ బలమైన ఆకాంక్ష. వచ్చే ఎన్నికల నాటికి రామ్మోహన్ నాయుడు తన కుటుంబం నుంచే తనకు పార్టీలో ప్రత్యర్థి అయ్యే అవకాశాలున్నాయి. తనను పక్కన పెట్టినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదన్నది అచ్చెన్న అభిప్రాయం. అందుకే ఆయన తాను తప్పుకుని తన కుమారుడు ఎంపీ టిక్కెట్ అయినా పరవాలేదు.. ఏదో ఒక రాజకీయ పదవి ఉంటే చాలునన్న ఉద్దేశ్యంతో కుమారుడు కృష్ణమోహన్ ను రాజకీయ అరంగేట్రం చేయించే పనిలో ఉన్నారు. ఇప్పటికే టెక్కలి బాధ్యతలను చూస్తున్న కృష్ణమోహన్ వచ్చే ఎన్నికల నాటికి పార్టీ ఆదేశిస్తే టెక్కలి నుంచి అసెంబ్లీకి, లేదంటే శ్రీకాకుళం ఎంపీ పదవికి పోటీ చేసే వీలుంది.

## స్మార్ట్ కార్డుల్లో ఆర్సీలు, డ్రైవింగ్ లైసెన్సులు

**రాజమండ్రి, నవంబర్ 8 ( వెలుతురు) :**
కొత్త వెహికల్స్ కొనేవారికి, లైసెన్స్‌లు తీసుకునేవారికి రాష్ట్రం ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీలు స్మార్ట్ కార్డుల్లో ఇవ్వనున్నట్లు రవాణా శాఖ తెలిపింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పనుంది. రాష్ట్రంలో ఇక నుంచి డ్రైవింగ్ లైసెన్స్ లు స్మార్ట్‌కార్డుల్లో రానున్నాయి. కొత్త వెహికల్స్ కొనేవారికి, లైసెన్స్‌లు తీసుకునేవారికి రాష్ట్రం ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని రవాణా శాఖలో స్మార్ట్ కార్డులను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం అయింది. స్మార్ట్ కార్డుల సరఫరాకు టెండర్ల పిలిచేందుకు ప్రక్రియ మొదల పెట్టింది.కొత్త వాహనం కొనుక్కుని, రవాణా శాఖలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక ఇచ్చే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్సీ), డ్రైవింగ్ లైసెన్స్ పొందినప్పుడు అందజేసే డీఎల్ కార్డుల జారీకి ప్రక్రియ ప్రారంభం అయింది. నవంబర్ నెల నుంచే కార్డులు జారీ చేయనున్నారు. రాష్ట్రంలో రోజుకు సగటున 10-12 వేల ఆర్సీ, డీఎల్ కార్డుల చొప్పున నెలకు మూడు లక్షలు, ఏడాదికి దాదాపు 36 లక్షల కార్డులు అవసరం అవుతాయి. గతంలో జిల్లా రవాణా శాఖ, ఆర్టీవో కార్యాలయాల్లో వాటిపై వివరాలు ముద్రించి, వాహనదారుల ఇళ్లకు స్పీడ్ పోస్టులో పంపేవారు. దీనికోసం రూ.200 ఫీజు, స్పీడ్ పోస్టు ఖర్చు కూడా వసూలు చేసేవారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్మార్ట్ కార్డుల జారీకి రవాణా శాఖను ఆదేశించింది. నవంబర్ మొదటి వారం నుంచి వాహన్, సారథి పోర్టల్‌లో ఈ కార్డుల కోసం ఆప్షన్ ఇవ్వనున్నారు. దీనికి రూ.200 ఫీజుతో పాటు, స్పీడ్‌పోస్టు ఛార్జి రూ.35 ఆన్‌లైన్‌లోనే తీసుకుంటారు. స్మార్ట్ కార్డుల సరఫరాకు టెండర్లు పిలిచేందుకు రవాణా శాఖ దస్త్రం సిద్ధం చేసింది. దానిని ప్రభుత్వానికి పంపింది. అక్కడి నుంచి క్లియరెన్స్ రాగానే టెండర్లు పిలిచి, సరఫరాదారును ఎంపిక చేస్తారు.జూలై నుంచి ఈ విధానాన్ని ప్రభుత్వం నిలిపివేసింది. ఆర్‌సీతో



పాటు డ్రైవింగ్ లైసెన్స్‌ను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని జెరాక్స్ కాపీ వాహనదారుల వెంట ఉంచుకుంటే సరిపోతుందని ఆదేశాలు ఇచ్చింది. కాకపోతే వాహనదారులు ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు అక్కడ తనిఖీల సమయంలోఆర్సీ, డీఎల్‌కార్డులు లేకపోవడంతోఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం మళ్లీ స్మార్ట్ కార్డులను జారీ చేసేందుకు సిద్ధమైంది.దీంతో వాహనదారుల జోబుల్లో మరోకార్డు పెరగనుంది. వర్షాలు వచ్చే సమయంలో ఇబ్బందులు పడనక్కరలేదు. ఇది వరకు కాగితపు ధ్రువీకరణ పత్రం వర్షాలు పడితే తడిచిపోయేది. స్మార్ట్ కార్డులు వస్తే, వర్షం భయం నుంచి వాహనదారులు బయటపడతారు. దీంతో వాహనదారులకు అదనంగా కొంత ఖర్చు అవుతుంది. దాదాపు 250 వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. ఖర్చు అయినప్పటికీ స్మార్ట్ కార్డుతో ఉపయోగాలు ఎక్కువని వాహనదారులు భావిస్తోన్నారు.

cinema

# ప్రేక్షకుల ముందుకు ఇడ్లికడైతో ధనుష్ ఫస్ట్‌లుక్ రిలీజ్





ఈ ఏడాది రాయన్‌తో హీరో కమ్ డైరెక్టర్‌గా సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్న కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. కాంపౌండ్ నుంచి వస్తోన్న మరో చిత్రం ఇడ్లికడై. ఈ చిత్రం షూటింగ్‌ను సైలెంట్‌గా మొదలు పెట్టి ఇప్పటికే అభిమానులకు సర్‌ప్రైజ్ చేశాడు ధనుష్. 4గా వస్తోన్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తాజాగా సినిమా విడుదల తేదీ ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ మూవీని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు. తాటాకుల పైకప్పుతో ఉన్న చిన్న రూం వైపు నడుచుకుంటూ వెళ్తున్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇంతకీ ఈ సారి ఎలాంటి స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మూవీలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తిరు సినిమా తర్వాత ధనుష్, నిత్యమీనన్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.



# కియారా అద్వానీ హొయలు

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కియారా అద్వానీ. ఈ భామ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 9న లక్నోలో గేమ్ ఛేంజర్ టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న మూడు రాష్ట్రాలు 11 థియేటర్లలో సాయంత్రం 4:30 గంటల నుంచి సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయని తెలియజేశారు. మరోసారి టీజర్ డేట్ గుర్తు చేస్తూ కియారా అద్వానీ లుక్ విడుదల చేశారు మేకర్స్. నీలం రంగు కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ అందాలు ఆరబోస్తున్న లుక్ నెట్టింట హల్‌చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# ఐటెమ్ సాంగ్‌లో శ్రీలీల పుష్ప.2 ఇక రచ్చరచ్చే

తెలుగు ప్రజలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంఛైజీ మూవీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ పాటలో ముందు శ్రద్ధాకపూర్‌ను అనుకోగా వర్కవుట్ కాకపోవడంతో శ్రీలీలను తీసుకున్నారని తెలిసిందే. తాజాగా శ్రీలీల సాంగ్ షూట్‌లో జాయిన్ అయిందట. రిలీజ్ డేట్‌ను దృష్టిలో పెట్టుకుని జెట్ స్పీడులో సాంగ్ చిత్రీకరిస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ పాట కోసం వారం రోజుల తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. గుంటూరు కారం తర్వాత చేస్తున్న రెండో పెద్ద సినిమా కావడం శ్రీలీలకు బాగా కలిసొస్తుందని అభిప్రాయపడుతున్నారు ట్రేడ్ పండితులు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఎవరూ సపోర్టు చేయరు

## మిమ్మల్ని మీరే నమ్ముకోవాలి : దిల్‌రాజ్



నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వార్తలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్‌గా మారాయి. అయితే యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని వస్తున్న వ్యాఖ్యలపై తాజాగా స్పందించాడు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. కిరణ్ అబ్బవరం నటించిన తాజా చిత్రం క. ఈ సినిమా దీపావళి కానుకగా విడుదలై మంచి విజయాన్ని అందుకోంది. అయితే ఈ సినిమా సక్సెస్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన దిల్ రాజు ఈ మధ్య యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని అని వస్తున్న వార్తలపై స్పందించాడు. యువ హీరోలకు ఒకటే చెబుతున్న. ఇండస్ట్రీలో మిమ్మల్ని మీరే ప్రూవ్ చేసుకోవాలి. ఎవడో ఎదో అంటున్నాడు అని మీరు భయపడకుడదు. కిరణ్‌కు ప్రతిభ ఉంది కాబట్టే క సినిమాతో ఈరోజు సక్సెస్ అయ్యాడు. మీ దర్శకుల దగ్గర ట్యాలెంట్ ఉంది కాబట్టి సక్సెస్ అయ్యాడు. ఇక్కడ టాలెంట్ మాత్రమే మిమ్మల్ని గుర్తిస్తుంది. మీకు సక్సెస్ వచ్చినప్పుడే మాలాంటి పెద్దలం వచ్చి అభినందిస్తున్నాం. ఈ సినిమా మీది. ఈ జర్నీ మీది. ఎవరో ఎదో చెస్తారు ఇండస్ట్రీలో అంటే ఎవరు ఏం చేయరు. మొన్న నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ అన్నాడు. రారు అమ్మ ఎందుకు వస్తారు. ఎవరి బిజీ వాళ్లది. ఎవరి లైఫ్ వాళ్లది. సినీ ప్రముఖులు వచ్చారా రాలేదా అనేది ముఖ్యం కాదు. నువ్వు ఎలా ప్రేక్షకుల దగ్గరికి నీ సినిమాకు తీసుకెళ్లావు అనేది ముఖ్యం. సో ఎటువంటి అంచనాలను పెట్టుకోకుండా మీరు కష్టపడి సినిమాను తీసి ఈ కంటెంట్‌తో ప్రేక్షకుల దగ్గరికి వెళ్లండి అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

# ప్రభాస్‌తో మరో మూడు భారీ సినిమాలు

## అధికారికంగా ప్రకటించిన హొంబలే ఫిల్మ్స్

ప్రభాస్ కెరీర్‌లో బాహుబలి హిట్ తర్వాత కొన్ని రోజులు ఫ్లాప్స్ సతమతయ్యాడు. ఒక్క బ్లాక్ బస్టర్ హిట్ ఇవ్వండి ఎవరైనా అంటూ డార్లింగ్ ఫ్యాన్స్ కసి తీరా కోరుకున్నారు. ఆ క్రమంలోనే వచ్చిన మూవీ 'సలార్'. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కాటేరమ్మ జాతర చేసి కలెక్షన్ల బ్లడ్ సునామీని సృష్టించింది. తర్వాత ప్రభాస్ 'కల్కి'తో మరో బ్లాక్‌బస్టర్ అందుకొని టాలెంటెడ్ డైరెక్టర్లతో వరుస సినిమాలు చేస్తుండ టంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపో యారు. ఈ ఆనందాన్ని రెట్టింపు చేస్తూ.. 'సలార్' మూవీ నిర్మాతలు అదిరిపోయే అప్డేట్ అందించారు. అది 'సలార్ 2' గురించేమో అని భ్రమపడకండి, అంతకు మించిన అప్డేట్. ఇంతకీ ఆ అప్డేట్ ఏంటంటే.. ప్రభాస్ కెరీర్ కాస్త ఇబ్బందులో ఉన్నపుడు డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హొంబలే ఫిల్మ్ నిర్మించిన 'సలార్' సినిమా ఎంత రిలీఫ్ ఇచ్చిందో అందరికి తెలిసిందే. అయితే మరోసారి ప్రభాస్ ఫ్యాన్స్‌కి బిగ్ ట్రీట్ ఇవ్వడానికి హొంబలే ఫిల్మ్స్ ఎవరు ఊహించని ప్లాన్ చేసింది. ప్రభాస్‌తో ఏకంగా వరుసగా మూడు సినిమాలు ప్లాన్ చేసింది. ఈ మూడు సినిమాలని 2026, 2027, 2028లలో రిలీజ్ చేయనున్నట్లు అఫీషయల్‌గా ప్రకటించింది. 'సలార్ 2' రిలీజ్‌తో ఈ జర్నీ ప్రారంభం అవుతుందని తెలిపింది.



# భాస్కర్ 100 కోట్ల లక్కు తీరుతుందా



టాలీవుడ్లో మొదటిసారి ఒక కంప్లీట్ మనీ క్రైమ్ ఆధారంగా రూపొందిన లక్కీ భాస్కర్ ఇంకా వంద కోట్ల మైలురాయి అందుకోలేదు. రెండో వారంలో అడుగుపెట్టేనాటికి 74 కోట్లు దాటేసి స్టడీగా ఉంది. నిజానికి దీనికొచ్చిన టాక్, రివ్యూలకు ఈ లాంఛనం ఎప్పుడో మూడు నాలుగు రోజులకే జరిగిపోవాలి. కానీ రెండు స్పీడ్ బ్రేకర్లు అడ్డుగా నిలబడ్డాయి. వాటిలో మొదటిది అమరన్. ఆ ఏముంది అడవి శేష్ మేజర్ లాంటి బయోపిక్కే కదా, అంత గొప్పగా ఆడుతుందాని అనుమానం వ్యక్తం చేసిన అమరన్ అంచనాలని మించి దూసుకుపోవడం ఎవరూ ఊహించలేదు. తమిళ నేటివిటీని ఎమోషన్ డామినేట్ చేయడం వల్ల ఫలితం దక్కింది. నిర్మాతలు సైతం షాక్ నుంచి కోలుకుని వారం తర్వాత తెలుగులో సక్సెస్ మీట్ పెట్టారు. తర్వాత కిరణ్ అబ్బవరం క పెద్దగా అంచనాలు లేకుండానే అద్భుతాలు చేసింది. ఒకవేళ ఇది ఫ్లాప్ అయ్యుంటే ఇప్పటిదాకా దీని ఖాతాలో పడిన 35 కోట్లకు పైగా గ్రాస్ ఖచ్చితంగా లక్కీ భాస్కర్ కు జమయ్యేది. కానీ ఇది మేజిక్ చేసింది. పలు చోట్ల మాస్ ఆడియన్స్ దుల్కర్ సల్మాన్ కన్నా కిరణ్ అబ్బవరంకే ఓటు వేయడంతో పోటాపోటీగా వసూళ్లు వచ్చాయి. అమరన్ యావరేజ్ అయినా సితార సంస్థ పంట పండేది. మూడింటికి పాజిటివ్ టాక్ రావడంతో మైలురాయి త్వరగా చేరుకోలేదు. కొంచెం టైం పట్టేలా ఉంది. ఎవరినీ తక్కువంచనా వేయలేమనే దానికి దీపావళి సినిమాల కన్నా వేరే ఉదాహరణ అక్కర్లేదు. ఒక్క బఘీరా మాత్రం ట్రేడ్ ని నిరాశ పరిచింది తప్పించి హిందీ సినిమాలు సింగం అగైన్, భూల్ భూలయ్యా 3లు సైతం మల్టీప్లెక్సుల పుణ్యమాని డీసెంట్ కలెక్షన్లు రాబట్టుకున్నాయి. లక్కీ భాస్కర్ ముందున్న టార్గెట్ వంద కోట్లకు ఇంకెన్ని రోజులు పడుతుందనేది చూడాలి. ఎందుకంటే నవంబర్ 14 ఫైనల్ రన్ వచ్చేస్తుంది. కంగువ, మట్కా, దేవకీనందన వాసుదేవలు వచ్చాక వాటికి థియేటర్లు ఖాళీ చేయాల్సి ఉంటుంది. మెయిన్ సెంటర్స్ తప్ప మిగిలిన చోట్ల లక్కీ భాస్కర్ సెలవు తీసుకోవాలి. చూడాలి ఏం చేస్తాడో.

# నిన్ను బతకనివ్వం

## సల్మాన్‌ఖాన్‌కు మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్

సల్మాన్ ఆప్త మిత్రుడు, ఎన్సీపీ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ అనంతరం బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్ ఖాన్‌ని టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు సల్మాన్‌కి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసిన వరుస బెదిరింపు కాల్స్ ఇబ్బంది పెడుతున్నాయి. తాజాగా మరోసారి సల్మాన్‌కి ఛాలెంజ్ విసురుతూ ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కి కాల్ చేశారు. ఇంతకీ వాళ్ళు ఏమన్నారంటే.. సల్మాన్ ఖాన్-లారెన్స్ బిష్ణోయ్ ఈ చర్చ దేశంలో సంచలనం సృష్టిస్తుంది. ఈ క్రమంలోనే చాలా మంది రెండు వర్గాలుగా చీలిపోయి కొందరు సల్మాన్‌కి మరికొందరు బిష్ణోయ్ గ్యాంగ్‌కి సపోర్ట్ చేస్తున్నారు. అయితే సల్మాన్ ఖాన్‌ని సపోర్ట్ చేస్తూ ఒక గేయ రచయిత పాట రాశారు. ఇందులో లారెన్స్ బిష్ణోయ్ పేరును కూడా ప్రస్తావించడంతో కొందరు ముంబై ట్రాఫిక్ పోలీసులకు కాల్ చేశారు. ఆ పాట రాసిన గేయ రచయిత నెల రోజుల్లో దారుణమైన పరిస్థితి ఎదురుకోవాల్సిందని, ముందులాగ రచనలు చేయలేరని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు. ఇక సల్మాన్‌కి దమ్ముంటే సదురు రచయితకి ఎం కాకుండా కాపాడుకోవాలిని ఛాలెంజ్ విసిరారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మరోవైపు సల్మాన్ ఖాన్‌ని వరుస బెదిరింపు కాల్స్‌తో ఆందోళనపరిచిన కొందరు ఇప్పుడు 'షారుఖ్ ఖాన్'ని టార్గెట్ చేశారు. ఎవరు ఊహించని విధంగా ఇప్పుడు కొందరు బాలీవుడ్ 'బాద్ షా' షారుఖ్‌ని టార్గెట్ చేశారు. చంపేస్తామని కాల్ చేసి బెదించారు. దీంతో పోలీసులు యాక్షన్‌లోకి దిగారు. దీంతో ముంబైలోని బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. అయితే ఈ కాల్ చేసింది ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ నివాసి ఫైజాన్‌గా గుర్తించినట్లు తెలిసింది. అయితే మూలలను గుర్తించిన పోలీసులు రాయ్‌పూర్ లో విచారం చేపట్టారు. కాగా, బాబా సిద్ధిఖీ, షారుఖ్, సల్మాన్‌ల మధ్య మంచి స్నేహం ఉంది.



## స్వైర విహారం చేస్తున్న కుక్కలు



**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 08:**
హైదరాబాద్ లో వీధికుక్కలు భయపెడుతున్నాయి. ఇంటి నుంచి బయట అడుగు పెట్టాలంటేనే భయమేసే పరిస్థితి వచ్చింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఎక్కడ చూసినా.. ఏ వీధిలో చూసినా గుంపులు.. గుంపులు వీధికుక్కల స్వైర విహారం చేస్తున్నా యి. బయటకు వచ్చిన వెంటనే అవి మీద పడి కరిచేస్తున్నాయి. ఒంటరిగా మహిళలు, వృద్ధులు, పిల్లలు బయటకు రావడానికే జంకుతున్నారు. ఒకవేళ పొరపాటున వస్తే కుక్కల బారిన పడి గాయాలపాలవుతున్నారు. దీంతో హైదరాబాద్ లో కుక్కలను పారదో లండయ్యా బాబూ అంటూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ అధికారు లను ప్రజలు వేడుకుంటున్నారు. తమ వీధికి మున్సిపాలిటీ కుక్కల వ్యాన్ వచ్చి కొన్ని నెలలవుతుందని తెలిపారు. వీధి కుక్కల బారిన పడి తాజాగా బోరబండలో ఒక బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడికి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాలుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో ఎక్కువ మంది చిన్నారులు, వృద్ధులు, మహిళలు కుక్కల దాడిలో గాయపడి చికిత్స పొందేందుకు వస్తున్నారు. వందల సంఖ్యలో రోగులు వస్తుండటంతో రేబిస్ వ్యాక్సిన్ కూడా కొన్ని ఆసుపత్రుల్లో దొరకడం లేదు. బయట నుంచి తెచ్చుకోవాలంటూ ఆసుపత్రి సిబ్బంది చెబుతుండటంతో గాయపడిన వారి బంధువులు ఆవేదన చెందుతున్నారు. ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళ హైదరాబాద్ లో ఈ కుక్కల దాడి ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. ఏదైనా బజారు నుంచి తెచ్చుకోవాలనుకున్నా మహిళలు భయపడిపోతున్నారు. వాటి కోసం కుక్కలు వెంటపడి తరుముతున్నాయి. ప్రతి వీధిలోనూ పదుల సంఖ్యలో వీధికుక్కలు మహిళలు, చిన్నారులపై విరుచుకుపడిన సందర్భాలు ఇటీవల కాలంలో అనేకం ఉన్నాయి. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదని, కుక్కల బెడద హైదరాబాద్ నగరంలో సమస్య మాత్రం చాలా తీవ్రంగా ఉందని చెబుతున్నారు. రాత్రి వేళ ఆ కుక్కల అరుపులతో నిద్ర కూడా పట్టడం లేదని, వీటిని ఇక్కడి నుంచి తరలించాలంటూ అనేక మంది మున్సిపల్ సిబ్బందికి మొరపెట్టుకుంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోక పోవడంతో కుక్కల బెడద హైదరాబాద్ ను పట్టుకుని వేధిస్తూనే ఉంది.

## ఆ లేఖ రాసింది ఎవరూ?

**వైసీపీ నాయకుల పనే : టీడీపీ ఆరోపణలు**

**విజయమ్మ సంతకం ఫోర్జరీ చేసి పోస్టు చేశారని టీడీపీ అనుమానాలు**



**అమరావతి, వెలుతురు నవంబర్ 08:**
కారు ప్రమాదంపై వివరణ ఇస్తూ వైఎస్ విజయమ్మ రాసినట్లుగా ఒక లేఖను ఇటీవల వైసీపీ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేసింది. రాజకీయ లబ్ధి కోసం తన కుమారుడు జగన్‌పై దుష్ప్రచా రం చేస్తున్నారని ఆ లేఖలో ఉంది. అయితే ఆ లేఖ రాసింది విజయమ్మ కాదని.. ఆమె సంతకాన్ని ఫోర్జరీ చేశారని టీడీపీ ఆరోపించింది. కొద్దిరోజుల క్రితం షర్మిల రిలీజ్ చేసిన లేఖలో విజయమ్మ సంతకానికి.. వైసీపీ విడుదల చేసిన లేఖలో ఉన్న సంతకానికి పొంతన కుదరలేదు. దీంతో టీడీపీ పలు అనుమానాలను లేవనెత్తింది. తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని విజయమ్మ చెప్పడంతో వైసీపీ ఇటీవల పోస్టు చేసిన లేఖను కూడా డిలీట్ చేసిందని టీడీపీ తెలిపింది. ఈ ఫోర్జరీ లేఖపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సైకో జగన్ తన నీచనికృష్ట బుద్ధితో ఏకంగా తల్లి సంతకాన్నే ఫోర్జరీ చేశారని టీడీపీ విమర్శించింది. ఏకంగా తల్లి సంతకం ఫోర్జరీ చేసిన సైకో నీ బతుకు మొత్తం ఇలాంటి కల్తీ పనులేనా అని మండిపడింది. ఇలాంటి సంతకాలు ఫోర్జరీ చేసి, చెల్లి ఆస్తులు కొట్టేశావా అని జగన్‌ను నిలదీసింది. ఇలాంటి సంతకాలు ఫోర్జరీ చేసి, బాబాయ్‌ను వేసేసి లెటర్ రాయించావా? అని ప్రశ్నించింది. ఇలా సంతకాలు ఫోర్జరీ చేసే, తల్లిపై ఎన్‌సీఎల్‌టీలో కేసులు వేశావా? అని ప్రశ్నించింది.

విజయమ్మ రాసిందని పేర్కొంటూ వైసీపీ పోస్టు చేసిన లేఖలో ఏమున్నదంటే.. :గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం నన్ను తీవ్రంగా కలచి వేస్తోంది. కొంతమంది సోషల్ మీడియాలో లేనిపోని అసత్య కథనాలు ప్రచారం చేయడం చూస్తుంటే నాకు తీవ్ర మానసిక వేదన కలుగుతోంది. నన్ను అడ్డం పెట్టుకుని చేస్తున్న నీచ నికృష్ట రాజకీయాలకు ఖండించకపోతే ప్రజలు నిజం అని నమ్మే ప్రమాదం ఉంది. వాస్తవాలను, కొంత మంది దుర్మార్గపు ఉద్దేశాలను రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలనే నేను ఈ వివరణ రాస్తున్నాను. రెండు రోజుల కిందట నా కారుకు ప్రమాదం జరిగిందని సోషల్ మీడియాలో ప్రచారం మొదలుపెట్టారు. గతంలో ఎప్పుడో జరిగిన నా కారు ప్రమాదాన్ని నా కుమారుడి పై పెట్టి దుష్ప్రచారం చెయ్యడం అత్యంత జుగుప్సాకరం. రాజకీయంగా లబ్ది పొందాలనే ఈ ప్రయత్నం అత్యంత దర్మార్గం. అమెరికాలో ఉన్న నా మనవడి దగ్గరకు వెళితే దాన్ని కూడా తప్పుగా చిత్రికరించి భయపడి నేను విదేశాలకు వెళ్ళిపోయినట్లు దుష్ప్రచారం చెయ్యడం అత్యంత నీతిమాలిన చర్య. రాజకీయ ప్రయోజనాల కోసం ఇంతగా దిగజారి ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ఇలా దుష్ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించాలనే విధానం ఏమాత్రం సమర్ధనీయం కాదు. ఈ నీచ సంస్కృతిని ఎటువంటి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. ఇకముందు ఇటువంటి దుష్ప్రచారాలను, వ్యక్తిత్వహనన వైఖరిని ఆపితే మంచిది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా ఈ వికృత చేష్టలను గమనిస్తూనే ఉన్నారు. సరైన సమయంలో సరైన విధంగా బుద్ధి చెబుతారు. ఇక పై ఇటువంటి లేనిపోని అసత్యాలను ప్రచారం చేస్తే నేను చూస్తూ ఊరుకోదలచుకోలేదు.

## కన్యావందనం ప్రకృతి వందనం నారీ వందనాలతో శోభిల్లిన HSSF సేవాప్రదర్శిని

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 08:**
విలువలతో కూడిన సమున్నత భావి భారత సమాజ నిర్మాణమే లక్ష్యంగా హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటైన హిందూ ఆధ్యాత్మిక & సేవా ఫౌండేషన్ (HSSF) బృహత్ మేళా – సేవా ప్రదర్శిని 2వ రోజైన శుక్రవారం నాటి కార్యక్రమం ఆద్యంతం ఆదర్శవంతమైన వాతావరణంలో సాగింది. ఉదయం కన్యావందనం, మధ్యాహ్నం ప్రకృతి వందనం, సాయంత్రం నారీ వందన కార్యక్రమాలు బాలబాలికలకే కాక పెద్దలకు సైతం సామాజిక విలువలను నిలబెట్టుకోవలసిన ఆవశ్యకతను చాటి చెప్పాయి. హైదరాబాద్ సికింద్రాబాద్ జంటనగరాల నుంచి విచ్చేసిన వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ సేవా ప్రదర్శినిలో కన్యావందనం, ప్రకృతి వందనం, నారీ వందన కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ ఆధ్యాత్మిక – నైతిక విలువలు, సామాజిక బాధ్యతను తెలియజెప్పే నాట్య నాటకాది సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చి తమ ప్రతిభా పాటవాలతో పిన్నలు, పెద్దలను ఆచ్చెరువొందించారు.















స్త్రీని దైవంగా భావించి గౌరవించాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తూ ఉదయం జరిగిన కన్యావందన కార్యక్రమం చూడటానికి రెండు కళ్లూ చాలవన్నంత మనోహరంగా సాగింది. దేశంలో బాలికలు, స్త్రీల పట్ల జరుగుతున్న అవమానాలను నిరోధించి, వారి ప్రాధాన్యతను గుర్తించి గౌరవించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పేలా HSSF నిర్వాహకులు ఈ వేడుకను నడిపించారు. బాలికలందరినీ కుర్చీలలో కూర్చోబెట్టి, వేదమంత్రాలు, స్తుతుల మధ్య వారికి బాలురతో పసుపు కుంకుమలు, పూలతో పాదపూజ చేయించారు. పూజలందుకుంటున్న బాలికలను సోదరిగా, తల్లిగా, దైవంగా భావించాలని బాలురకు హితవు చెప్పారు. ఈ కార్యక్రమం నడుస్తున్నంతసేపూ లోకంలో సృష్టికి మూలమైన స్త్రీ ప్రాధాన్యతను వివరించారు. ఉపాధ్యాయులు, ఇతర పెద్దలు ఆనందంతో తిలకిస్తుండగా పూజలందుకున్న బాలికలు తమకు లభిస్తున్న ఈ గౌరవానికి గాను ఆనందంతో భావోద్వేగాలకు లోనయ్యారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ప్రవచనకర్త డాక్టర్ అనంతలక్ష్మి తమ ప్రసంగంలో స్త్రీ ప్రాముఖ్యత, ప్రాధాన్యతలను వివరించారు.

పశుపక్ష్యాదులు, మానవులు సహా సహా జీవకోటి మనుగడకు అత్యంత కీలకమైన వృక్షసంపదను కాపాడుకోవలసిన అవసరాన్ని తెలియజేస్తూ ఇదే వేదికపై మధ్యాహ్నం జరిగిన ప్రకృతి వందన కార్యక్రమం సమాజ బాధ్యతను తట్టిలేపింది. విద్యార్థులందరికీ మొక్కలను అందజేసి, పువ్వులు, పసుపు కుంకుమలతో ఓం వృక్షదేవతాయై నమః అంటూ అర్చన చేయించారు. ప్రాణవాయువునిచ్చి మనకి ఊపిరిపోస్తున్న వృక్షాలను కాపాడుకోవడం మన కర్తవ్యమని బోధించారు. పుట్టినవేడుకలకు గుర్తుగా మొక్కను పెంచాలనే సంకల్పం తీసుకోవాలని హితవు చెప్పారు. పూజానంతరం విద్యార్థులు ఆ మొక్కలను తమతో తీసుకువెళ్లారు. ప్రకృతికి ప్రతిరూపమైన మొక్కలు, వృక్షాలు, గోమాత, నాగులు, జలం, భూమాతను కాపాడతామని, పూజిస్తామని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆరాధిస్తామని, స్త్రీలను, సైనికులను గౌరవిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అరబిందో అంతర్జాతీయ విద్యాలయం డైరెక్టర్ చలమాయి రెడ్డి మాట్లాడుతూ ఈ సేవా ప్రదర్శినిలో ప్రకృతి ఆరాధనకు స్థానం కల్పించి మహత్కార్యం చేశారని కొనియాడారు. మొక్కలలోని ఔషధ విలువలను, ఇతర అంశాలను తెలిపారు. విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి ఆర్ శోభ ప్రసంగిస్తూ విద్యార్థుల మధ్యలోకి వెళ్లి విద్యార్థుల అనుభవాలను చెప్పించారు. వృక్ష సంపద, జలంతో కూడిన ప్రకృతిని మనకిస్తున్న లాభాలను తెలిపారు. వృథా చేయకుండా వనరులను రక్షించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమానికి వనజీవి రామయ్య దంపతులు విచ్చేసి వృక్షో రక్షతి రక్షితః అంటూ తమ ప్రసంగం ద్వారా విద్యార్థులను ఉత్తేజపరిచారు. రామయ్యతో పాటుగా వృక్ష రక్షకుడు



దూసర్ల సత్యనారాయణ ప్రసంగిస్తూ ప్రకృతి పరిరక్షణ అవసరాన్ని స్పష్టం చేశారు.

రెండవ రోజున చివరి కార్యక్రమంగా నారీ వందన్ (మహిళా సమ్మాన్) కార్యక్రమం జరిగింది. కుటుంబ వ్యవస్థకు, సామాజిక వ్యవస్థకు మూలమైన స్త్రీని గౌరవించాల్సిన ఆవశ్యకతను గుర్తించాలని, స్త్రీని పరిహసించడం, అవహేళన చేయడం తగదని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మేనేజ్ సంస్థ పూర్వ డైరక్టర్ జనరల్ ఉషారాణి పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మానవహక్కుల చైర్‌పర్సన్ ఎస్ విజయభారతి మాట్లాడుతూ సర్వే భవంతు సుఖినః అన్న ఆర్యోక్తిని అనుసరించి హ్యూమన్ రైట్స్ సంస్థ పని చేస్తోందన్నారు. ఈ వేదికపై చేపట్టిన కార్యక్రమాలే తమకు ఫిర్యాదులుగా వస్తాయంటూ సంస్థ పనితీరును వివరించారు. సమాజంలోని వివిధ రంగాల్లో స్త్రీల భాగస్వామ్యాన్ని ప్రస్తావించారు. ముఖ్యవక్త, భగవద్గీత ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ గంగాధర శాస్త్రి మాట్లాడుతూ భగవద్గీత శ్లోకాలలో ఇమిడి ఉన్న సామాజిక బాధ్యతను వివరించారు. హిందూధర్మం ఎంతో శక్తిమంతమై ఉండగా హిందువులు మాత్రం బలహీనులై ఉన్నారని ఆవేదన చెందారు. భారతదేశంలో పుట్టినందుకు ఒక భగవద్గీత శ్లోకం, తెలుగువారిగా పుట్టినందుకు పోతన పద్యం ఒక్కటైనా రాకపోతే మన ఉనికికి అర్థమేంటని ప్రశ్నించారు. మాతృభూమి పట్ల శ్రీరాముని గల గౌరవాన్ని తెలియజేస్తూ దేశభక్తిని చాటిన రాముని బాటలో నడవాలని పిలుపునిచ్చారు. వేదాలు, భగవద్గీత, ఉపనిషత్తులు రిటైర్మెంట్ పుస్తకాలు కావని, అనునిత్యం ఆచరించాల్సినవని తెలిపారు.

## పవన్ హాట్ కామెంట్స్ ఆంతర్యం ఏమిటీ

**కాకినాడ, వెలుతురు నవంబర్ 08:**
డిప్యూటీ సీఎంగా ఉంటూ పిఠాపురంలో చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశం అయ్యాయి. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో పవన్ బహిరంగంగా హోం మంత్రికి.. పోలీసులకు సూచనలు చేస్తూనే వార్నింగ్ ఇచ్చారు.ఏపీలో మహిళలపై పెరుగుతున్న అఘాయిత్యాలపై హోం మంత్రిగా వంగలపూడి అనిత బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెను దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో హోంమంత్రిగా అనిత విఫలమయ్యారని ఆమె రాజీనామా చేయాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. అసలు పవన్ నోటి వెంట ఇలాంటి వ్యాఖ్యలు రావడం టీడీపీ నేతలకు అంతుపట్టడం లేదు. కానీ డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న వ్యక్తి నోటి వెంట అలాంటి మాటలు వచ్చాయంటే.. అవి ఊరికే అనాలోచితంగా రావు. నేనే హోం మంత్రిని అయితే అంటూ అంతర్గతంగా చెప్పాల్సిన అంశాలు ఇలా ఓపెన్ గా చెప్పడం వెనుక పవన్ కళ్యాణ్ భారీ వ్యూహం ఉన్నట్లు కనిపిస్తోంది.పవన్ అన్న మాటలు వింటుంటే వినడానికి లేదా చూడ్డానికి ఏదో ఫ్లో లో మాట్లాడిన మాటలు కావని అర్థం అవుతుంది. కానీ దాని వెనుక పక్కా ప్లానింగ్ ఉంటుందని అనిపిస్తుంది. ప్లానింగ్ అంటే పవన్ కళ్యాణ్ ది మాత్రమే కాదు. ఇటు తెలుగు దేశం పార్టీది కూడా ఉంటుంది. వాస్తవానికి రాష్ట్రంలో పెద్ద చర్యలు ఏం తీసుకోవాలన్న ప్రభుత్వం భాగస్వాములుగా ఉన్న ముగ్గురు కూటమి పెద్దలు ఓ మాట మీదే ఉండి నిర్ణయాలు తీసుకుంటారు. అలా ముగ్గురు అనుకున్న తరువాతే పవన్ కళ్యాణ్ నోటి నుంచైనా మరే నాయకుడి నోటి వెంట అయినా ఆ మాట వస్తుంది. అధికారంలో ఉన్నా లేకపోయినా దాదాపు అయిదారేళ్లుగా గమనిస్తే ఇదే టైమింగ్.. ఇదే లెంగ్త్ కనిపిస్తుంది.ఇప్పుడు పవన్



కళ్యాణ్ నోటి వెంట ఓ మాట వచ్చింది. అంటే రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై హోం మంత్రి అనిత కు చిన్న హెచ్చరికలాంటిది చేశారు. గతంలా కాకుండా భవిష్యతులో మరింత చురుగ్గా వ్యవహరించాలని, లేదంటే తను సీన్లోకి ఎంటర్ అయితే, అంటే తను కనుక హోం మంత్రి అయితే పరిస్థితి వేరుగా ఉంటుందని అన్నారు. అనిత హోం మంత్రి అయిన తరువాత ఇలాంటి సుతి మెత్తని హెచ్చరిక రావడం ఇదే మొదటి సారి మాత్రం కాదు. మొదట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఓసారి సుతిమెత్తగా ఆమెను హెచ్చరించారు. కానీ ఇటీవల రాష్ట్రంలో నేరాలు, ఘోరాలు బాగా పెరిగిపోయాయి. మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. వాటిపై హోం మంత్రి తీసుకున్న నిర్ణయాలపై జనాల్లో ఎలాంటి రియాక్షన్ వచ్చిందో చూసే ఉన్నాం. జనం కూడా వీటి గురించి మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. ఇది కాస్తా నేరుగా కూటమి దృష్టికి వెళ్లే ఉంటుంది.నిజానికి హోం మంత్రిగా చేయగలిగింది, నిష్పక్షపాతంగా ఉండమని అధికారులకు చెప్పడం వరకే. అంతే తప్ప గ్రౌండ్ లో దిగి దర్యాప్తు చేయరు. అరెస్ట్ లు చేయరు. అవన్నీ సాగించాల్సింది అధికారులు. వారు ఉదాసీనంగా వ్యవహిస్తుంటే నేరాలు పెరుగుతాయి. వారు అలా ఉండకుండా చూడాల్సింది ఆ శాఖ పెద్దగా వ్యవహరిస్తున్న హోం మంత్రి. కానీ హోం మంత్రిగా పోస్టింగ్ లు, బదిలీలపై ఆమెకు ఎంత వరకు సాధించాలి. లేకపోతే హోం మంత్రిగా బలమైన, అనుభవం కలిగిన వారు ఉండాలి. లేదంటే? రాష్ట్రంలో ప్రజలకు రక్షణ కరువవుతుంది. అది ప్రభుత్వానికే మాయని మచ్చగా మిగిలిపోతుంది. అందుకే గట్టిగా ఉండాలని పవన్ ఆమెను హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఒక వేళ తను మారకపోతే ఆమె శాఖను భర్తీ చేస్తారన్న పరోక్ష సూచనలు ఇచ్చినట్లు అనుకోవచ్చు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com